ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

అందమైన, ఆకర్షణీయమైన ప్రింటెడ్
టిషూస్, చినాస్ మరియు ఆర్గంజా-
"చీరెలు"
దయాల్స్
తిలక్ రోడు, ఆబిడ్స్ కార్నర్
హైదరాబాదు. ఫోను: 45973
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

అందమైన శ్యామలా నగలు
శ్రీ బాలాజీ బ్యాంగిల్స్ స్టోర్స్
మూర్తి స్ట్రీట్ * సికింద్రాబాద్.

112329

సంపుటి 11 : సంచిక 165 * సికిందరాబాద్ 19—3—1971 శుక్రవారం * 6 పేజీలు : 13 పైసలు

ఇందిర ప్రధానిగా నూతన మంత్రివర్గ ప్రమాణస్వీకారం

12 మందికి క్యాబినెట్ హోదా, స్టేట్ మంత్రులు 15 గురు, డెప్యూటీలు 8 మంది

రఘురామయ్య, నందా, దినేశ్‌తో సహా ఏడుగురి మినహాయింపు: మరి ఐదుగురు కొత్తవారికి స్థానం

న్యూఢిల్లీ, మార్చి 18 (యు.ఎన్.ఐ.పి.టి.ఐ)

క్యాబినెట్ హోదాకల ఐదుగురు కొత్త మంత్రులతో సహా మొత్తం 36 మంది సభ్యులతో శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన ఏర్పడిన నూతన మంత్రివర్గం నేడు ప్రమాణస్వీకారం చేసినది.

కొత్త లోకసభ సమావేశం జరుగనున్న అర్థవతి వదవి త్యాగంలో లభించనున్నట్లు వదవి లభించని ప్రముఖులకు ప్రధాని స్వయంగా తెలియజేసారు.

[illegible] తరువాత రాష్ట్రపతి వి. వి. గిరి వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారం చేసిన ఆ 36 మంది మంత్రులలోను 12 మందికి క్యాబినెట్ హోదా లభించినది. మిగతా వారిలో 15 మంది సహాయ మంత్రులు. ఎనిమిది మంది ఉప మంత్రులు ఉన్నారు.

లోగడ మంత్రి వర్గంలో ప్రముఖులైన శ్రీయుతులు దినేశ్‌సింగ్ పారిశ్రామికాభివృద్ధి బి. ఆర్. భగత్ (కార్మిక సంక్షేమం), గుల్జారీలాల్ నందా (రైల్వే) కె. రఘురామయ్య (పార్లమెంటరీ వ్యవహారాలు) సంజీవయ్య (కార్మిక) డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు (విద్య) డాక్టర్ శ్రీమతి [illegible] (వైద్యారోగ్యం) రాసాలు మొదలగు వీరంతా ఈ సారి మంత్రి వర్గంలో స్థానం లభించలేదు.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన అధికార కాంగ్రెస్ నాయకుడు ప్రముఖ బారిస్టరు అయిన శ్రీ సిద్ధార్థ శంకర్ రే బొంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ హిదాయతుల్లా, శ్రీ ఆర్. గోఖలే, తమిళనాడు అడ్వకేట్ జనరల్‌గాను ఆ తరువాత ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గాను పనిచేసిన శ్రీ ఎస్. మోహన్ కుమారమంగళం, అస్సామ్ మాజీ మంత్రి మియిన్‌ఉల్ హాక్ చౌదరి ఇటీవలి వరకు నేపాల్‌లో భారత రాయబారిగా పనిచేసిన శ్రీ రాజ్ బహదూర్‌లకు మంత్రి వర్గంలో కొత్తగా స్థానం లభించినది.

శ్రీ జగజీవన్‌రామ్ స్థానే శ్రీ దామోదరం సంజీవయ్యకు అధికార కాంగ్రెస్ అధ్యక్ష వదవి త్యాగంలో లభించనున్నట్లు తెలుస్తున్నది.

సహాయ మంత్రులు ఉపమంత్రులలో కొతవారెవరు లేరు. అయితే కొతసభ్యుల ప్రతిభను పార్లమెంటు సమావేశాలలో పరిశీలించిన అనంతరం మే నెలలో [illegible] లభిస్తే అర్థవతి వదవి లభించని ప్రముఖులకు ప్రధాని స్వయంగా తెలియజేసారు

శాఖల కేటాయింపు

ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన రెండు శాఖలు కొతసభ్యులకు లభించాయి నేడు జరిగిన కేటాయింపు ప్రకారం హోంశాఖ బాధ్యత వ్యవహారాలశాఖను శ్రీ ముఖర్జీ హోంశాఖ చౌదరి ఉప్పు, బొగ్గు, ఇనుపరింగ్ వ్యవహారాల బాధ్యతలను శ్రీ మొహమ్మద్ ఫకీర్ అహ్మదుగారు నిర్వహిస్తారు

కొత్త క్యాబినెట్ మంత్రులు ఇతరులకు కేటాయించిన శాఖలు లభించాయి

శ్రీ సిద్ధార్థ శంకర్ రే- విద్యా సాంస్కృతిక వ్యవహారాలు శ్రీ హెచ్. ఆర్. గోఖలే - న్యాయ వ్యవహారాలు శ్రీ రాజ్ బహదూర్ - పార్లమెంటరీ వ్యవహారాలు, రక్షణ శాఖలు

శ్రీ రాజ్ బహదూర్ లోగడ నేపాలు మంత్రిగా ఉన్నప్పుడు పరిశ్రమలు, కార్మిక వ్యవహారాల నిర్వహించారు

పాత మంత్రులైన వై. బి. చవాన్‌కు ఆర్థిక శాఖ, జగజీవన్‌రామ్‌కు రక్షణ శాఖ సర్దార్ స్వరణ్ సింగ్‌కు విదేశాంగ శాఖ వృద్ధిన్ అలీ అహ్మదుకు ఆహార, వ్యవసాయ శాఖలే తిరిగి లభించాయి

పాత మంత్రులలో ఎవ్వరికీ స్థానం లభించని నందమిగతా ముగ్గురిలో మాజీ కె. కె. షా కు ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖలు లభించాయి లోగడ ఆయన ఆ శాఖలతో పాటు గృహ నిర్మాణం ఎర్రకోట శాఖలను కూడా నిర్వహించారు. ఇప్పుడు కేవలం ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖలనే ఆయనకు కట్టాయిలనడం చూస్తే కుటుంబనియంత్రణ శాఖ నిర్వహణకు పూర్తి ఒక క్యాబినెట్ మంత్రి ఉండాలని భావించినట్టు కనిపిస్తున్నది. తద్వారా ఆ శాఖకు ప్రధాని అధికంగా ప్రాధాన్యత నిచ్చారు

లోగడ నిర్వహించిన న్యాయ శాఖకు బదులు శ్రీ కె. హనుమంతయ్యకు ఇప్పుడు రక్షణ శాఖ అప్పగించారు మళ్ళీ శాఖలలో మార్పులు జరిగినప్పుడు ఆయన శాఖల మార్పే అవకాశం ఉన్నది

దేశీయ వ్యవహారాలు పౌనింగ్ అజ్ఞ శాఖలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్వీకరించారు. వారి తాత్కాలికంగా సమాచార శాఖలను కూడా స్వీకరించి నప్పటికీ తదుపరి మార్పులు జరిగినప్పుడు ఆ శాఖలను ఆమె వేరొకరికి అప్పగించవచ్చు

సమాచార, ప్రసార శాఖలను సహాయ మంత్రిగా శ్రీమతి నందిని సాతపతి నిర్వహిస్తారు

శ్రీ జగజీవన్‌రామ్ కు యూఎస్, పారిశ్రమాభివృద్ధి శాఖలు లభించాయి

అర్థశాఖ వ్యవహారాలలో గట్టిన పాత్ర వహించిన మొరార్జీ దేశాయి మంత్రులకు మరియు ఉపమంత్రులకు కూడా ఈ సారి మంత్రివర్గంలో స్థానం లభించలేదు

వారిలో వారు శ్రీయుతులు రంగన్నాథరావు, జగపతిబాబు అహ్మద్, టి. ఎస్. మూర్తి (సహాయ మంత్రులు) లోగోలాలతో పాటు

మిగతా 6వ పేజీలో

జగజీవన్‌రామ్


[illegible]

సర్దార్ స్వరణ్ సింగ్

ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

[illegible]

[illegible]

కె. కె. షా

డాక్టర్ కె. ఎల్. రావు (స్టేట్ మంత్రి)

డి. రఘురామయ్య (స్టేట్ మంత్రి)

5 వ పేజీలో మిగతా స్టేట్ మంత్రులు, 6 వ పేజీలో డెప్యూటీ మంత్రుల, ఛాయా చిత్రాలు

పైసారులో ప్రతిపక్ష కాంగ్రెస్ మంత్రివర్గ రాజీనామా సమర్పణ

24 గంటలలో మెజారిటీ బలం సంపాదించిన అధికార కాంగ్రెస్‌కు గవర్నర్ ఆహ్వానం

బెంగుళూరు, మార్చి 18 (పి.టి.ఐ. యు.ఎన్.ఐ)

మైసూరు రాష్ట్రంలో శ్రీ వీరేంద్ర పాటిల్ నాయకత్వంలోని మంత్రివర్గం నేడు రాజీనామా చెయ్యడంతో ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకు అధికార కాంగ్రెస్ నిర్ణయం గైకొన్నది

ముగ్గురు మంత్రులతోసహా ఇరవై మంది ప్రతిపక్ష కాంగ్రెస్ శాసన సభ్యులు అధికార కాంగ్రెస్‌లో చేరిపోవ నిర్ణయించుకొనడంవలె మంత్రివర్గం సమావేశపరచి రాజీనామా చేయడానికి నిర్ణయించుకొన్నది ఈ సమావేశానికి మైసూరు ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షులు కె. నాగప్ప లాఖ్యా హాజరయినారు

216 సీటులు కల మైసూర్ విధాన సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ బలం ఇరవై మంది చేరిపోవడం వల్ల 196కు తగ్గింది

అత్యాలికి బడ్జెటును చర్చించుచున్న మైసూర్ విధాన సభ సమావేశాన్ని ఇంకా నిరవధికంగా వాయిదా వేశారు

అధికార కాంగ్రెస్ గత 24 గంటలలో విధానసభలో మెజారిటీ ఏర్పడింది ఆ పార్టీ 106 మంది సభ్యుల మద్దతు ఉందని తేలినదని గవర్నర్ శ్రీ ధర్మవీర విలేకరులతో అన్నారు

వీరేంద్ర పాటిల్ రాజీనామాను అంగీకరించిన గవర్నర్ ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడే వరకు ఆయనను పదవిలో కొనసాగమని కోరారు.

రాజకీయ పరిణామాలను పరిశీలించడానికి అధికార కాంగ్రెస్ పక్షాన కార్యదర్శి శ్రీ కుమారస్వామి, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు శ్రీ డి. దేవరాజ్ అర్స్ బెంగుళూరులో సమావేశమయ్యారు

అధికార కాంగ్రెస్ నాయకులు శ్రీ దేవరాజ్ అర్స్ గవర్నర్ ఆహ్వానం మేరకు రాజ్‌భవన్‌కు వెళ్ళి శ్రీ ధర్మవీరతో సంప్రదించారు. కనీసం వారం రోజుల వ్యవధిని గవర్నర్‌ను కోరారు

మైసూర్ విధాన సభలో 82 మంది సంఖ్యా బలంకల అధికార కాంగ్రెస్ నాయకులు ప్రత్యామ్నాయ ప్రభుత్వం నిర్మాణం తయారుచేయడానికి తమకు కొనసాగించి గవర్నర్ ధర్మవీర ఆహ్వానించారు

మైసూర్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రభుత్వ పతనంతో ఇప్పుడు గుజరాత్‌లోనే ఆ పార్టీ ప్రభుత్వం అధికారంలో మిగిలివుంటుంది.

ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. నిజలింగప్ప స్వరాష్ట్రంలోనే ఆ పార్టీ ప్రభుత్వం పతనం కావడం ప్రతిపక్ష కాంగ్రెస్

[మిగతా 2 వ పేజీలో]

జి.ఎస్. సింగ్ రాజీనామా ఆమోదానికి సంయుక్త విధాయక్ పక్ష నిరాకరణ

లక్నో, మార్చి 18 (యు.ఎన్.ఐ)

ముఖ్యమంత్రి పదవికి శ్రీ జి.ఎస్. సింగ్ సమర్పించిన రాజీనామాను ఆమోదించడానికి ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక్ పక్ష నేడు నిరాకరించింది.

పదవిలో ఉన్నా మార్చి 21న జరిగే విధానసభ సమావేశంలో బలాబలాలు నిర్ణయించేవరకే సీటం కొనాలని ఆయనను కోరినట్లు తెలిసింది. ఆయన తిరస్కరించినది

ఆయన తిరస్కరించడానికి తగిన కారణాలు సంయుక్త విధాయక్ పక్ష నేడు తెలియజేసారు

పంజాబ్‌లో యాహ్యా చర్చలకు సాగింపు

ఢాకా, మార్చి 18 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్ పంజాబ్ ముఖ్యమంత్రి పదవికి ప్రతిపాదికారులతో చర్చలు జరపడానికి సీటం నేడు వాయిదా వేశారు. శ్రీ ముజీబ్ అంగీకరించలేదు అవామీలీగ్ నాయకుల ముగురు పేరును అయిన విధాన సభ్యులు కోరుతున్నారు

రేపు యాహ్యాఖాన్ పశ్చిమ శ్రీ ముజీబును కలుసుకొంటారని యు.ఎన్.ఐ తెలుపుతున్నది

ఢాకా నుండి వచ్చిన ఎ.పి.వార్త ప్రకారం పూర్వ పరిస్థితులకు వెళ్ళనిదానికి మాట్లాడుతూ అంగీకరించారు అయితే అతడు అనుసరించే విధానం ప్రజల ప్రయోజనాలకు లోబడి ఉండేలా ఆయన అన్నారు.

జయప్రకాశ్ ప్రకటనకు కేసీఆర్ ఆక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 18

"బంగ్లాదేశ్" ప్రకటనను బలపరచడం ఇండియా హైకమిషనర్ రాజీనామా అర్థ మేమి? శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జోక్యం ఇక ప్రకటన తీసివేయడానికి హైకమిషన్ ప్రయత్నించినట్లు తెలియ అన్నది.

నగరంలో ఉష్ణోగ్రత

బుధవారం మార్చి 18

గరిష్ఠ ఉష్ణోగ్రత	32 డిగ్రీ సెం. డి
కనిష్ఠ ఉష్ణోగ్రత	18 డిగ్రీ సెం. డి

నూతన మంత్రివర్గంలో మహారాష్ట్రకు అత్యధిక ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, మార్చి 18 (యు.ఎన్.ఐ, పి.టి.ఐ)

నేడు ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వంలో కొత్తగా ఏర్పడిన మంత్రివర్గంలో 36 మంత్రులలో 12 రాష్ట్రాలకు చెందిన మంత్రులు ఉన్నారు. కేంద్రపాలిత ప్రదేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు

ప్రాతినిధ్యం కలిగిన రాష్ట్రాలు గుజరాత్ కేరళ మధ్యప్రదేశ్ మైసూరు, నాగాలాండ్.

క్యాబినెట్ హోదాగల 12 మంది మంత్రులలో 4 రాష్ట్రాలకు, ఒక కేంద్రపాలిత రాష్ట్రానికి ప్రాతినిధ్యం ఉన్నది ఇందులో ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర బీహార్ పశ్చిమ బెంగాల్ ఒక్కొక్కరి కేంద్రపాలిత పాండిచేరి రాష్ట్రం

మంత్రి మండలిలోని 36 సభ్యుల వంపకం రాష్ట్రాలవారీగా ఇలా జరిగినది మహారాష్ట్రకు అయిదు (శ్రీ వి. వి. దేశాయ్, శ్రీ హెచ్. ఆర్. గోఖలే, శ్రీ కె. కె. షా, శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్, శ్రీ ఎస్. మోహన్ కుమారమంగళం. శ్రీ డి. ఆర్. దేశాయ్ ఉత్తర ప్రదేశ్ నుండి నలుగురు (శ్రీ పి. సి. సేథి, శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ ఎ. పి. జైన్, శ్రీ ఎ. ఎన్. మిశ్రా) బీహార్ నుండి నలుగురు (శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, శ్రీ సత్యేశ్వర ప్రసాద్, రాజా దినేశ్‌సింగ్ మైసూరు (శ్రీ రాజబహదూర్, శ్రీ ఆర్. ఎస్. మిర్జా, శ్రీ జి. ఎస్. పరమేశ్వర) పశ్చిమ బెంగాల్ ఒక్కరు (శ్రీ సిద్ధార్థ శంకర్ రే) కేంద్రపాలిత పాండిచేరి రాష్ట్రం

రాష్ట్రపతి సభ్యులు

క్యాబినెట్ హోదా మంత్రులలో రాష్ట్రపతి నామినేటు ఒక్కరే అయిన శ్రీ కె. ఎ. ఎ. ఎం. మంత్రులు 18 మందిలోనూ అరుగురు రాష్ట్రపతి నామినేటు. వారు శ్రీ ఎల్. ఎన్. మిశ్రా శ్రీ కె. గుప్తాలు శ్రీ కె. పి. రమణాదిరిడి శ్రీమతి నందినీ సతపతి శ్రీ కె. పి. మోహన్ శ్రీ రాధా సింగ్ మీనా. డిప్యూటీ మంత్రులు ఇద్దరు కాగా నలుగురు మహారాష్ట్ర నుండి ఇద్దరు (శ్రీ పి. పి. పాటిల్ శ్రీ పి. ఎ. సంగ్మా) పశ్చిమ బెంగాల్ నుండి ఇద్దరు (శ్రీ పి. సి. సేథి శ్రీ కమలాపతి త్రిపాఠి) శ్రీ కె. పి. గుప్తా (శ్రీ సిద్ధార్థ శంకర్ రే) శ్రీ ఎ. ఎన్. మిశ్రా (శ్రీ ఎల్. ఎన్. మిశ్రా) శ్రీ ఎ. పి. జైన్ (శ్రీ ఎ. పి. జైన్) శ్రీ కె. పి. రమణాదిరిడి (శ్రీ సత్యేశ్వర ప్రసాద్) శ్రీ కె. పి. మోహన్ (శ్రీ రాధా సింగ్ మీనా) డిప్యూటీ మంత్రులు

(మిగతా 6వ పేజీలో)

మంత్రివర్గంలో మొదటుడు డాక్టర్ కె. ఎల్. రావు

న్యూఢిల్లీ, మార్చి 18 (పి.టి.ఐ)

26 మంది సభ్యులు కల నూతన కేంద్ర మంత్రివర్గ సభ్యుల సగటు వయస్సు 51 సంవత్సరాలు.

మంత్రివర్గంలో అందరికన్న పిన్న వయస్కుడు ఉపమంత్రి శ్రీ జగజీవన్ రామయ్య ఆయన వయస్సు 29 సంవత్సరాలు.

మంత్రులందరిలో పెద్దవారు ఆరవ పన్. విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఆయన వయస్సు 68 సంవత్సరాలు.

కౌల్దారీ చట్టం సవరణ బిల్లు ప్రాంతీయ సంఘ పరిశీలనకు సమర్పణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 18

తెలంగాణలో వ్యవసాయ భూముల కౌలుదారీ చట్టం సవరణ బిల్లు 1971 పై కొద్దిపాటి చర్చ జరిపిన పిమ్మట ఈ సవరణను తెలంగాణ ప్రాంతీయ సంఘం పరిశీలన్నకు సమర్పించింది

రాష్ట్ర అర్థమంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి ఈ బిల్లును ప్రవేశపెడుతూ సవరణలు ప్రతిపాదించారు

ఈ సవరణలు ప్రకారం కౌలుదారుడు పట్టాలో పేర్కొనబడిన భూమిలో కొంత భాగాన్ని తన స్వాధీనంలో ఉంచుకొని మిగతా భాగాన్ని ఇతరులకు కౌలుకు ఇవ్వడానికి వీలుకలుగుతుంది. ఇటువంటి కౌలుదారుడు భూమి యాజమాన్యం హక్కును పొందడానికి అర్హుడు అవుతాడు. ఇటువంటి కౌలుదారుడు ఇతరులకు ఇచ్చిన భూమి ఆ కౌలుదారుడి కుటుంబ సభ్యులకు చెందినదిగా పరిగణించబడ

పంచాంగం

శుక్రవారం మార్చి 19

స్వస్తి శ్రీ క్రోధనామ సంవత్సర ఫాల్గుణ కృష్ణ సప్తమి రాత్రి గం. 8-04 నిముల వరకు తదుపరి అష్టమి శ్రేష్ఠ రాత్రి గం. 10-08 నిముల వరకు తర్వాత మూల వర్జ్యం లేదు.

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము.

ఉదయము కొత్తవ్యాపారముల ప్రారంభమునకూ, వయోజనులకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్కీమ్స్ లేవన్‌కూ, క్రీడా రంగ సంబంధ విషయములకూ, గృహ నిర్మాణమునకు మార్పులకూ బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారసంబంధ విషయములకూ సంగీత నాటక, చలనచిత్రరంగ సంబంధవిషయములకూ వయోజనులకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్కీమ్స్ లేవన్‌కూ, విహారంగ నిధులకూ శుభము.

వ్యాపార రంగం:- వెండి బంగారములు యథాతథముగా నుండును. మానిలు, మానెగింజలు, వ్రతి, జనవరి స్టాకులు పేరుధర హెచ్చును

ఆంధ్రభూమి

శుక్రవారం, 19 మార్చి 1971

శ్రీమతి గాంధీ నూతన మంత్రిమండలి

చిరపరిచితులలో అనేకుల శుభనామధేయాలు నూతన మంత్రిమండలి పట్టికలో కానరావు:- ఐనా, ఆశ్చర్యానికి తావులేదు:- ఐదవ లోకసభలో కొత్తవారు చాలామంది ఉన్నారు;- అత్యగ్రనాయకులున్నారు;- శ్రీయుతులు చవాన్, జగజీవనరామ్, ఫక్రుద్దీన్‌అలీ అహమద్, కరణ్‌సింగ్, స్వరణసింగ్ - వారిని యథాతథంగా క్యాబినెట్ హోదా మంత్రులుగా శ్రీమతి గాంధీ నియమించారు;- వారు నిర్వహించే శాఖలుకూడా యించుమించు యథాతథం:- వెనుకటి క్యాబినెట్‌లో అర్ధాంతరముగా చేరిన శ్రీ హనుమంతయ్యగారు సైతం ఉన్నారు;- శ్రీ కే కే. షా గారు నరేనరి;- ఆ మేరకు మార్పులు లేవు.

శ్రీయుతులు రఘురామయ్య, గుల్జారీలాల్ నందా, సంజీవయ్య, త్రిగుణసేన్, వి కె ఆర్.వి. రావు, దినేశ్‌సింగ్,- వీరిని శ్రీమతి గాంధీగారు నవధ్యంలోనికి వంపించివేశారు. కొతవారు కొందరిని చేర్చారు:- ప్రవేశంతోనే క్యాబినెట్ హోదా అదృష్టానికోచుకున్న ప్రముఖులు శ్రీయుతులు మోహనకుమారమంగళమ్, సిద్ధార్థ శంకరరే.

లోక్‌సభకు అర్ధాంతర-ఎన్నికలు జరగడం దేశానికి యిదే మొదటి అనుభవం:- మొదటిసారిగా సభ్యులైనవారు చాలామంది ఉన్నారు;- అలాగే క్యాబినెట్ హోదా మంత్రులు.

తాను ప్రధానిగా శ్రీమతి గాంధీ ఏర్పరచిన మూడవ మంత్రి మండలి ఇది:- లాల్‌బహాదుర్ నిర్యాణానంతరం, వెంటనే ప్రధాని పదవి చేబటిన శ్రీమతి గాంధీగారికి మంత్రివర్గ నిర్మాణానుభవం కొత:- అటు శ్రీ మొరార్జీదేశాయ్‌గారున్నారు;- అంచేత కొంచెం తికమక తప్పలేదు;- 1967 ఎన్నికల తరవాత అనుభవాన్నీ, ఆత్మ విశ్వాసాన్నీ, సంపాదించినా, అవిభక్త కాంగ్రెస్ అగ్రనాయకుల ప్రాబల్యం క్షీణించలేదు;- వారి సహకారం ప్రధానికి అవసరమైంది;- ఐనప్పటికీ చాలా వరకూ స్వతంత్రముగా వ్యవహరించారు.

ఇవాళ,- అర్ధాంతర ఎన్నికల తరవాత, శ్రీమతి గాంధీగారు అజేయులన్నీ సంతరించుకున్నారు;- నాటికీ నేటికీ పరిస్థితులలో రసాయనికమైన మార్పు వచ్చింది;- క్రిందటిసారి ద్వారకాప్రసాద్ మిశ్రాగారి సలహాలు అవసరమైనాయి;- రాష్ట్రాల సుబేదారులెవరినీ ఎంతటి బలవంతులైనా సరే- లెక్క చేయవలసిన అవసరం నేడు ప్రధానికి యినుమంతైనా లేదు;-వాళ్ళకే నేడు ప్రధాని అనుగ్రహం కావాలి;- ముస్లిమ్‌లీగ్ కమ్యూనిస్టుపార్టీ, ద్రవిడమున్నేట్రకజగమ్ - పార్టీల సహకారం బొత్తిగా అనవసరం;- అంచేత, ఎవరినీ సంప్రదించనక్కరలేదు;- జాబితా తయారుచేయడానికి క్రిందటిసారి కొంత సమయం పట్టింది;- ఈసారి చిటికెలో తయారు చేశారు.

క్రిందటి లోక్‌సభ రద్దుఅయిననాడు, కేంద్రంలో అన్ని వ్యాపారాలవారూ కలిసి 62 మంది మంత్రులున్నారు;- ప్రస్తుతానికి శ్రీమతి గాంధీ 18గురు మంత్రులను మాత్రమే నియమించారు.

జాబితాలో యిది మొదటి భాగం అనిపిస్తున్నది;- బడ్జెట్ సమావేశం ముగిసిన తరువాత, మరికొందరిని చేర్చుతారని భావించాలి

నిరీక్షణ దేనికి?- చాలా కారణాలున్నాయని గ్రహించడం కష్టం కాదు;- వచ్చే నాలుగైదు మాసాలలో కొన్ని రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం అవసరమవుతుంది;- నేటి కొత్త మంత్రివర్గంలో స్థానం లభించని వారికి ముమ్ముందు గవర్నరు పదవులు దొరకవచ్చును

లోక్‌సభ కుదుటబడింది;- బతీ, మనరాష్ట్రంతోసహా, మరి కొన్ని రాష్ట్రాలలో విధాన సభలకు అర్ధాంతర-ఎన్నికలు త్వరలో జరగబోతున్నాయి;- మన రాష్ట్ర ప్రభుత్వానికి అసెంబ్లీలో తిరుగు లేని మెజారిటిఉన్నా అర్ధాంతర-ఎన్నికలకు కారణాంతరాలున్నాయి;- మైసూరులో, ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ప్రభుత్వం పడిపోయింది;-ఆయన రాజీనామా చేశారు;- ఈసంచిక వెలువడే నాటికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్‌గారు రాజీనామా చేస్తారు;- బీహార్ మంత్రివర్గ పతనానికి రోజులు సమీపించాయి; గుజరాత్‌లో హితేంద్రదేశాయ్ ప్రభుత్వంమాత్రం ఎంతకాలం కొనసాగుతుంది?- ప్రతిపక్ష కాంగ్రెస్‌లో ఉన్న వారందరూ మూకి ఉమ్మడిగా తమ పార్టీని వెలివేసి అధికార కాంగ్రెస్‌లో నిముషాలమీద చేరిపోతున్నారు; ఎవరైనా అధికార సింహాసనం ముందు తలవంచి, దాసోహమంటారుగాని, "తూట్లు పడిన" పడవతోపాటు మునిగిపోతారా?- అధికార పీఠాలను ఆశ్రయిస్తే తృణమో పణమో లాభిస్తుందనుకుంటారు;- అంచేత త్వరలోనే గుజరాత్ మంత్రివర్గ పతనం కూడా తధ్యం.

ఐదు రాష్ట్రాలలో అర్ధాంతర-ఎన్నికలు జరుగుతాయి;- ఐహుశా జూన్‌లోపల పూర్తికావచ్చును;-ఆ సిమ్మట ఐదురాష్ట్రాల రాజకీయ స్థితిగతులు ఒక కొలిక్కి వస్తాయి;-ప్రధాని అంతవరకూ నిరీక్షిస్తారు; అప్పటి పరిస్థితులను సమీక్షించి మంత్రివర్గ విస్తరణ గురించి ఆలోచిస్తారు;-సూచనలు అలాగోచరిస్తున్నాయి.

నూతన మంత్రివర్గంలో "యువ తురుమ్క-"లకు ప్రాతినిధ్యం లేకపోయినా, మాజీ కమ్యూనిస్టులూ, అభిమానులూ, ఉన్నారు;- ఆర్థిక రంగంలో కొన్ని సంస్కరణలు కాలహరణం లేకండా జరగాలనే ప్రధాని ఆశయం పటికలో ద్యోతకమవుతున్నది;- ఐదుగు జీవులకు మేలు చేకూర్చే ఆర్థికరంగ విప్లవాన్ని సాధించడానికి ప్రధాని యత్నిస్తే అర్ధాంతర-ఎన్నికలకు సాఫల్యం వస్తుంది:- మంత్రి మండలి నిర్మాణం గురుతర బాధ్యతల నిర్వహణలకు నాంది,- నవశకం ప్రారంభమైనదన్న చవాన్‌గారు ఆర్థిక మంత్రి:- జనావళి ఆశలు ఎంతవరకూ నెరవేరుతాయో కాలమే రుజువు చేస్తుంది.

ఆర్. కె. ఖాదిల్కర్

సందినీ శతపథి

ఐ. కె. గుజ్రాల్

పి. సి. సేఠీ

వి. సి. శుక్లా

సి. హెచ్. నితిరాజ్‌సింగ్ చౌదరి

కె. సి. పంత్

రామ్‌నివాస్ మిర్ధా

డి. ఆర్. చవాన్

ఎల్. ఎన్. మిశ్రా

ఓమ్. మెహతా

ఏ. పి. షిండె

కౌల్దారి బిల్లు

(1వ పేజీ తరువాయి)

పీలు తుదరలేదని అన్నారు.

ఈవిషయ లో ఇప్పటికే చాలాజాప్యం జరిగినందువల్ల ఇక ఏ మాత్రమూ ఆలస్యం చేయకుండా ఈ బిల్లును అమలు జరపటానికి చర్యలు తీసుకొనాలనిఆయన ప్రభుత్వాన్ని కోరారు

1948 సంవత్సరంలో ఐమ్మంజిల్లాలో సెక్షన్ 38ఇ క్రింద యాజమాన్యపు హక్కును పొందిన 8 లేల మంది కౌలు దారులకు హైకోర్టు తీర్పుదృష్ట్యా ఇబ్బంది ఏర్పడిందని కమ్యూనిస్టు మార్క్సిస్టు నాయకుడు శ్రీ రజబ్‌అలీ అన్నారు

యాజమాన్యపు హక్కును పొందిన కూడా కౌలుదార్లు ఇబ్బందులకు లోనుగాకుండా ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్య మరియు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి కె రావులు కూడా ఈ చర్చ సమయంలో పనంగించారు.

సిలిగురిలో మార్క్సిస్ట్ పార్టీ కార్యాలయంలో ఆయుధాల పట్టివేత

సిలిగురి, మార్చి 18 (యు ఎన్ ఐ)

నేడు సూర్యోదయానికి ముందుఇక్కడ మార్క్సిస్టు కార్యాలయంపై పోలీసులు దాడిజరిపి 7 రౌండు తుపాకి తూటాలూ, ఒక పైప్‌గన్, 16 బాంబులు, కిరులు బాణాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘర్షణ గురించి అరెస్టు చేశారు

బంగ్లాదేశ్ లక్ష్య సాధన దాకా సహాయ నిరాకరణ ఉద్యమం కొనసాగింపు

తూర్పుపాకిస్తాన్ ప్రజలకు ముజీబ్ ఉద్బోధ

గౌహతి, మార్చి 18 (పి టి ఐ)

"బంగ్లాదేశ్" నిర్మాణధ్యేయం పూర్తి అయ్యేవరకు అహింసాయుత మైన సహాయ నిరాకరణ ఉద్యమాన్ని కొనసాగించాలని అవామీలీగ్ నాయకుడు శ్రీ షేఖ్ ముజిబుర్ రహమాన్ నేడు తూర్పుపాకిస్తాన్ ప్రజలను ఉద్బోధించినట్లు "రాకాబే తార్ కేంద్ర" ప్రకటించినది

మార్చి 1నుండి మార్చి 9వరకు పశ్చిమ పాకిస్తాన్ సైనికులు తూర్పు పాకిస్తాన్ ప్రజలపై జరిపిన హత్యాకాండ గురించి దర్యాప్తు జరపడానికి విచారణ సంఘం నియామకాన్ని శ్రీ ముజీబ్ విన్నవించడంగా త్రోసివుచ్చారు

బ్రహ్మోదయమైన నేడర్పున ఈరోగింపు అనంతరం ఆయన గృహముందు తేరిన జనసమూహాన్నుద్దేశించి ప్రసంగిస్తూ తాము సాగిస్తున్న మహోద్యమం విజయవంతమయ్యేవరకు ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని చివరివరకు పోరాటం కొనసాగించ వలసిందేనని శ్రీ ముజీబ్ అన్నారు.

ఇవాళ మధ్యాహ్నం శ్రీ ముజీబ్ నేషనల్ అవామీ పార్టీ నాయకుడు భాన్ అబ్దుల్ వలీఖాన్‌తో మాట్లాడారు

సైనిక పరిపాలనకింద నలిగి నష్టపోయిన వారి సహాయార్థం అవామీలీగ్ సేకరించనున్న నిధికోసం అనేక వేలమంది ప్రభుత్వ, పరివేటు సంస్థల ఉద్యోగులు ఒక రోజు వేతనం విరాళంగా ఇచ్చారు

ఢాకా బార్ అసోసియేషన్ బంగ్లాదేశ్ ఉద్యమానికి పూర్తిమద్దతును ప్రకటించినది

అన్ని విద్యా సంస్థలూ ఇవాళ 17వ రోజు కూడా మూసే ఉన్నాయి.

అత్యవసర సరీసృపులకు చెందిన వారు వెంటనే పనిలో ప్రవేశించాలని అవామీలీగ్ ఆదేశించింది

22నుండి హైదరాబాద్ జిల్లా పరిషత్ ఆఫీస్ వద్ద ఉపాధ్యాయుల ధర్నా

హైదరాబాద్ మార్చి 18

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ జి రాములు నేడొక ప్రకటనలోనూ హైదరాబాదు జిల్లా ఉపాధ్యాయులు ఈ నెల 22వ తేదీన జిల్లాపరిషత్ అధ్యక్షునికార్యాలయంవద్ద "ధర్నా" చేయాలని ఉపాధ్యాయ సంఘంజిల్లా కార్యవర్గం నిర్ణయించిందని ఉపాధ్యాయుల జీతాల బకాయిలుచెల్లింపు నిమిత్తం అనేకమార్లు చేసిన ప్రయత్నాలు విఫలమైనందున ఈ చర్య తప్పనిసరి అయిందని, ఉపాధ్యాయసంఘం కోరిన సమస్యల పరిష్కారాన్నిగూర్చి జిల్లా పరిషత్ అధ్యక్షునికి ఈనెల 16వ తేదిన తెలియజేశామని జిల్లాలోని అన్నిసమితుల ఉపాధ్యాయులు ఈ ధర్నాలో పాల్గొంటారనీ, సమస్యల పరిష్కారం జరిగేవరకూ ధర్నా కొనసాగుతూనే ఉంటుందని తెలియజేశారు.

మైసూరు మంత్రివర్గ రాజీనామా

(1వ పేజీ తరువాయి)

వరాలకు అడుదుపాటుగా ఉన్నది. ఈ రాష్ట్రంలో ఒక్క లోకసభ స్థానాన్ని కూడా ఇటీవలి అర్ధాంతర ఎన్నికలలో గెలవజాలక పోయిన ప్రతిపక్ష కాంగ్రెస్ త్వరలో తన భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకోనగలదు అధికార కాంగ్రెసులో గౌరవంగా చీలిపోవడమో లేక రాష్ట్రీ స్థాయి పార్టీగా వ్యవహరించడమో దేయాలనే సలహాలు వస్తున్నాయి

విధాన సభ సభ్యులకు బడ్జెటును ఆమోదించే వరకు మంత్రి వర్గాన్ని బలపరుస్తామని మాట ఇచ్చిన తమ పార్టీ శాసన సభ్యులలో పలువురు తూకి ఉత్సుడిగా చీలిపోవడం విధాన సభలో ఓటమి తప్పనిసరి కావడంతో పాటిల్ రాజీనామాను ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు

మైసూర్‌లో అధికార కాంగ్రెస్ (82 మంది సభ్యులు) మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే పక్షంలో దానికి పి ఎస్.పి (8మంది) కమ్యూనిస్టు పార్టీ (రెండు) కమ్యూనిస్టు మార్క్సిస్టులు (ఒకటి) మరొక ఎనిమిది మంది మద్దతు లభించగలదు

విధానసభ రద్దుకు అభ్యర్థన

మైసూర్ విధాన సభలో ముగురు సభ్యులున్న పి ఎస్ పి పక్షం అబి పాయాన్ని తెలుసుకోనే నిమిత్తం విధాన సభను రద్దు చేయాలని కోరనది ఈ పార్టీ నాయకుడు ఎం నాగప్ప అధికార కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయమని కోరడం అక్రమం కాగలదని ప్రకటన చేశారు.

ప్రత్యామ్నా ప్రభుత్వం ఏర్పాటుకు కొంత వ్యవధిని కోరే సూచన

మైసూరురాష్ట్ర అధికార కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నేడు సమావేశమై మంత్రి వర్గం ఏర్పాటు సందర్భంగా గవర్నర్‌ను తలుసుకొనడానికి పోరీ నాయకుడు హెచ్. సిద్దవీరప్పకు అధికారాన్ని ఇచ్చింది

కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే వివయంలో ఆయన గవర్నర్‌ను కొంత వ్యవధి కోరే అవకాశం ఉన్నది.

స్పీకర్‌కు పాటిల్ లేఖ

తమ మంత్రివర్గం రాజీనామా ఇస్తున్నట్లు శ్రీ వీరేంద్ర పాటిల్ తమకు శాసన లేఖను నేటి మధ్యాహ్నం స్పీకర్ ఎస్ డి కొత్వాల్ విధానసభలో చదివి వినిపించారు. సభను నిరవధికంగావాయిదా వేసున్నట్లు తెలిపారు. సీనియర్ ప్రతిపక్ష అనను ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలతో బహ్వానించారు

శ్రీ పాటిల్ గవర్నర్‌కు ప్రాసిన లేఖలో తమపార్టీ శాసన సభ్యులు కొందరు అకస్మాత్తుగా అధికార కాంగ్రెసులో చేరిపోయినందున రాజీనామాకు నిర్ణయించినట్లు తెలియజేశారు

విధానసభను రద్దు చేయమని గవర్నరుకు సిఫారసు ఇచ్చారా అని పత్రికా ప్రతినిధులు పాటిల్‌ను అడుగగా విధానసభ రద్దుకు తాము వ్యతిరేకమని అయినా ఆ అంశాన్ని తాము గవర్నర్ వివేచనకు వదిలివేశామని తెలిపారు

నిజలింగప్ప వ్యాఖ్య

న్యూఢిల్లీ.

పదవీచ్యుతుల ఒత్తిడివల్ల మైసూర్ ముఖ్యమంత్రి వీరేంద్రపాటిల్ రాజీనామా ఇచ్చారని ఏది ఉచితమో ఏదికాదో అయిన ఎరుగునని ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప వ్యాఖ్యానించారు దేశంలోని ప్రజాస్వామ్యాన్ని పటిష్టంచేయడానికి సంస్థలో అవసరమైన మార్పులను తీసుకొని రావడానికిఇటీవల ప్రతిపక్షకాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించినదని ఈ విద్యయం మైసూరీకి కూడా వర్తించుతుందనిఆయన అన్నారు.

మైసూర్ అధికార కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దేవరాజ్ ఉర్స్ వీరేంద్ర పాటిల్ నిష్క్రమణాన్ని అభ్యానించారు తాము అధికార కాంగ్రెస్ అధ్యక్షులు జగజీవన్‌రామ్‌తో మైసూర్ రాజకీయ పరిస్థితి చర్చించామని ఉర్స్ అన్నారు.

రాజస్థాన్ అసెంబ్లీ

ప్రతిపక్షసభ్యుల వాకౌట్

జైపూర్, మార్చి 18 (పి టి ఐ)

కోటలోని ఒక సిమెంటుకర్మాగారంలో గతనెలలో జరిగిన పోలీసు కాల్పుల సంఘటనపై ప్రభుత్వ సమాధానం సంతృప్తికరంగా లేదని రాజస్థాన్ విధానసభలోని ప్రతిపక్ష సభ్యులు నేడు సభనుండి వాకౌట్ చేశారు

కార్మిక నాయకులకు యాజమాన్యానికి మధ్య సంప్రదింపులు జరుగుతున్నప్పటికీ కార్మికులు సమ్మె కొనసాగించారనితిరస్కారంగా ఫ్యాక్టరి మేనేజమెంటు లాకౌట్ ప్రకటించిందని అయితే ఫ్యాక్టరి కార్మికులు హింసాత్మక చర్యలకు దిగాన కాండకు పాల్పడినందువల్ల ఫ్యాక్టరికి నష్టం వాటిలిందని ఆత్మరక్షణకోసం పోలీసులు 16రౌండు కాల్పులు జరిపారని పలికంగా ఎనిమిదిమంది మృతి చెందారని రాష్ట్ర హోంమంత్రి తిమ్మ సమాధానంలో చెప్పారు.

కాల్పుల గురించి దర్యాప్తు జరిపేందుకు హైకోర్టు జడ్జిని నియమించనున్నట్లుకూడా హోంమంత్రి చెప్పారు

హింసాత్మక చర్యలు దిగానికారణాల వల్ల 80 లక్షలరూపాయల నష్టం వాటిల్లిన దని మంత్రి అన్నారు.

అసెంబ్లీకి అర్ధాంతర ఎన్నికల ప్రతిపాదనపై లచ్చన్న విమర్శ

తెలంగాణా సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు అవసరమని బడ్జెటు చర్చలో సభ్యుల సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 18

అసెంబ్లీకి అర్ధాంతర ఎన్నికలను పెట్టాలని ఆలోచిస్తుండటం, రాజకీయ అవకాశవాదానికి ప్రజల విదిర సమని, ఇందిరాగాంధి పేరును చెప్పుకొని ఓట్లు సంపాదించుకొన దలుస్తున్నారని నేడు విధానసభలో స్వతంత్రపార్టీ నాయకుడు జి లచ్చన్న పేర్కొన్నారు.

బడ్జెటుపై సాధారణ చర్చలో పాల్గొంటూ ఇందిరాగాంధి లోకసభకు అర్ధాంతర ఎన్నికలను పెట్టడంలో కొంత అర్థం ఉన్నదని అయితే ఈ విధానాలకు ప్రజల ఆమోదాన్ని కోరినదని ఆంధ్రప్రదేశ్‌లో అటి అవసరంలేదని అసెంబ్లీని రద్దుచేయడంవలనికి తగిన కారణాలు లేవని ఇదంతా రాజకీయ కుట్ర అని శ్రీ లచ్చన్న అన్నారు.

రాష్ట్ర ఆర్థికపరిస్థితి చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నదని పాత అప్పులకు వడ్డీలను చెల్లించడానికై కొత్త అప్పులను తీసుకొనవలసిన పరిస్థితిలో ప్రభుత్వం పడినదని స్వతంత్రపార్టీ నాయకుడు అన్నారు.

తెలంగాణ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఎటి చర్యలను తీసుకొనలేదని ఇంకా పరిష్కారం పెరుగకముందే స్నేహితులవలె ఇవ్వడినా విడిపోవడం తగునని రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యక్రమాన్ని ఏదీ చేపట్టలేదని రాయలసీమలో మాత్రం గ్రామీణ పనులకు మూడుకోట్ల రూపాయల కార్యక్రమాన్ని చేపట్టారని నిరుద్యోగమనేది కేవలం రాయలసీమ జిల్లాలకే పరిమితమై ఉన్నదా? సర్కారు జిల్లాలలో లేదా అని ఆయన ప్రశ్నించారు

శ్రీ లచ్చన్న ప్రభుత్వం వంతదారా ప్రాజెక్టుపై ఏ మాత్రం శ్రద్ధ తీసుకొనడం లేదని ఈ ప్రాజెక్టును నాలుగవ ప్రణాళికలో చేర్చారా ఒకవేళ చేర్చినప్పటికీ ఏ మాత్రం నిధులను కేటాయించారో తెలుసుకొన గోరారు

చిన్నకారు రైతుల అభివృద్ధి పథకాన్ని గురించి ప్రసావిస్తూ లచ్చన్న ప్రభుత్వం ఈ పథకాన్ని గురించి ఎంతో ప్రచారం చేస్తున్నా శ్రీకాకుళం జిల్లా దీపురువల్లి తాలూకాలో చిన్నకారు రైతుల పరిస్థితి ఏ మాత్రం మారుపడలేదని ఈ పథకాన్ని ఎక్కడా ఏ విధంగా అమలు జరుపుతున్నది తాము తెలుసుకొనగోరుతున్నామన్నారు.

హరిజనులకు ఇతర వెనుకబడిన వర్గాలవారికి ఇంజనీరింగ్ కళాశాలలను ఏ జిల్లాలలో ఎంతెంత కేటాయించినది ప్రభుత్వం తెలుపవలెనని ఆయన కోరారు

కావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) ప్రభుత్వ యంత్రాంగంలో చాలా మార్పులు జరుగవలసి ఉన్నదని ఇకముందు నుండి ప్రభుత్వం పొదుపు బడ్జెట్‌లను సిద్ధం చేయాలని అన్నారు

బడ్జెట్‌లో చూపుతున్న అంకెలు కేవలం గారడీ లెక్కలుగా ఉన్నాయని శ్రీ కావిలాల విమర్శించారు విందులు వినోదాలు మొదలైన అనవసర కార్యక్రమాలపైన ఎక్కువ ఖర్చు జరుగుతున్నదని రాష్ట్రంలో ఒకవైపు నిరుద్యోగం పెరుగుతున్నదని పరిశ్రమలు చాలీచాలని విధంగా ప్రభుత్వం ఇస్తున్న సహాయంవల్ల కొంతమంది మరింతగా ధనికులవుతున్నారని గోపాలకృష్ణయ్య అన్నారు. 18 సంవత్సరాల వారికి ఓటు హక్కు ఇవ్వాలని, ఆంధ్రసంస్కృతిని కాపాడు ప్రభుత్వం తగిన విధంగా అభివృద్ధి పరచడం లేదని వీనిని అభివృద్ధి పరచ ఉంటే ఆంధ్రా తెలంగాణ వంటి విభేదాలు రాకుండా ఉండి ఉండేవని ఆయన అభిప్రాయ పడినారు

సి హెచ్ వెంగయ్య (ఇం) తెలంగాణ ఉద్యమం బాగా బలపడిపోయినదని రాష్ట్ర విభజన ప్రతిపాదనకు ముఖ్యమంత్రి అంగీకరించవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. మిత్రులవలె విడిపోతే మన్నుంచు చాలా బహుసమస్యలు తలెత్తుతాయని వెనుకబడినవైపున ఒ గోలు జిల్లాకు ఎక్కువ నిధులను కేటాయించి ఆంధ్ర రాయలసీమ అభివృద్ధికి ప్రతి సంవత్సరం నాలుగు కోట్ల రూపాయలను కేటాయించాలని ఆయన కోరారు బి పావిరెడ్డి (పి డి ఎ) భూమిశిస్తులను రద్దుచేయాలని అందువల్ల రయతులకు మేలు కలుగుతుందని అన్నారు

కె బుచ్చిరాయుడు (అధికార కాంగ్రెస్) పెరుగుతున్న నిరుద్యోగసమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకొనాలని కోరారు

వి సి శేషరావు (ప్రతిపక్ష కాంగ్రెస్) ప్రభుత్వం తన తప్పుడు విధానాలవల్ల ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల మధ్య విభేదాలను పెంచుతున్నదని తెలంగాణను పాకిస్తాన్‌గా తయారు చేశారని విమర్శించారు.

తెలంగాణను అభివృద్ధి పరచడానికి ప్రత్యేక శ్రద్ధను చూపడంలో ఎవరికి ఎటి అభ్యంతరం లేదని కష్టసాధ్యంవలన నష్టపడుతున్న ఆంధ్రా సిబ్బంది ప్రయోజనాలను కాపాడేది ఎవరని తెలంగాణా ప్రాంతంలో ఆంధ్రా సిబ్బందిని శత్రువులుగా చూస్తున్నారని కేశవరావు విమర్శించారు.

ఎస్. వేమయ్య (కమ్యూనిస్టు) ప్రభుత్వ కార్యాలయాలలో రెడ్‌టేపిజం అధికంగా ఉన్నదని హరిజనులకు ఇంజరు భూములను ఇవ్వడం స్థలాలను ప్రత్యేకించడంలో జాప్యం లేకుండా చూడాలని కోరారు

ఎం డి వెంకటేశం (అధికార కాంగ్రెస్) నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉత్పత్తిని హెచ్చించే పథకాలను తెలియాలని సలహా ఇచ్చారు

ఎ ఈశ్వరరెడ్డి (స్వ) రాయలసీమలో ప్రభుత్వం ఏదైన ఒక భారీ పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఎంత త్వరగా ఏర్పడితే అంత మంచిదని రాష్ట్ర విభజనవల్ల రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అడ్డంగా కృషిచేయవచ్చని అభిప్రాయ పడినారు.

రాష్ట్ర విధానసభకు అర్ధాంతర ఎన్నికలు జరుపవలసుండటాన్ని ఆయన విమర్శించారు.

ఇ. వెంకటసుబ్బయ్య (అధికార కాంగ్రెస్) అటవీ భూములలో భూములను భూములు లేని వీదలకు ఇవ్వాలని సూచించారు

ఎ మదనమోహన్ (డి ఎం కె) బడ్జెటులో పొవిలిస్టు చర్యలు ఏమీ కన్పించడంలేదని పొవిలిలాన్ని గురించి చెప్పే మాటలన్నీ వట్టి బూటకాలని బడ్జెటు రుజువుచేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రానికై జరిగిన ఆందోళన వస్తాపిస్తూ విద్యార్థులు ఎన్. జి ఓలు మొదలైన వారాలను ప్రభుత్వం అణచివేయ ప్రయత్నించుతున్నదని తెలంగాణ ఉద్యమం ఆందోళనలు వ్యతిరేకమైనది కాదని దుష్ప్రచారానికు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమని అయిన పర్కొన్నారు

తెలంగాణ ఉద్యమం తూర్పు పాకిస్తానులో ప్రజలు పాగిస్తున్న పోరాటాన్ని పోల్చి చెబుతూ ముజిబుర్ రహమాన్‌వలె తెలంగాణ ప్రజలు కూడా సమితి మానవ హక్కుల నిమిమానిని అనుసరించి ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేసుకొనవలసిన పరిస్థితి ఏర్పడవచ్చని, ఈ ప్రాంతంలో తీవ్రపరిస్థితి ఏర్పడకముందే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రానికి అంగీకరించాలని ఆ విధంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు సుఖసంతోషాలతో నివసించగలరని మదనమోహన్ అన్నారు.

బి అబ్రహం (కమ్యూ) గత 24 ఏండ్ల కాంగ్రెస్‌పాలనలో ప్రజలలో అసంతృప్తి నిరుద్యోగం పెరుగుతున్నదని, తెలంగాణ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలను తీసుకొనాలని తెలంగాణ క్లిష్టతలను పరిష్కరించడానికి బదులు ప్రభుత్వం హడావుడిగా విధాన సభకు ఎన్నికలను జరుపవలసున్నదని విమర్శించారు

సోమేశ్వరరావు (అధికార కాంగ్రెస్) అల్పసంఖ్యాకుల అర్థికాభివృద్ధికై ప్రభుత్వం తక్షణ చర్యలను తీసుకొనాలని కోరారు

బి నిరంజనరావు ఐదు ఎకరాలలోపు భూమి ఉన్నవారికి శిస్తునుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు

జనవాక్యం

జూనియర్ తెలుగు పండితుల విజ్ఞప్తి

అర్యా

రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం పే కమీషన్ సిఫారసులననుసరించి రాష్ట్రోద్యోగులకు క్రొంతవేతనాలుఇచ్చింది అందులో ముఖ్యంగా 110-5-160 గ్రేడులో పనిచేసే జూనియర్ తెలుగు పండితులకు నెలకు పదిన గ్రేడు 180-8-240 రూపాయల వేతనం ఉన్నది.

తెలుగు జూనియర్ పండితులుగా పని చేసున్నవారు ప్రత్యేకముగా తెలుగు దైర్నింగ్ లేనందున ఇంటర్ గాని, ఎస్ ఎస్ టి గాని దైర్నింగ్ అయిఉండి ఉస్మానియాలో డిప్ ఓ ఎల్. అర్హత ఉన్న వారికి పెట్టి, ప్రారంభం 180-8-240 గ్రేడు వర్తించునట్లు ప్రభుత్వం తలచగలరని విద్యాశాఖ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాము.

అస్

'మంత్రివర్గం నుండి వైదొలగే విషయంపై త్వరలో నిర్ణయం'

ఎస్. ఎస్. పి మహాసభ జరుగనున్నట్టు బీహార్ ముఖ్యమంత్రి కాకూర్ ప్రకటన

పాట్నా మార్చి 18 (పి టి ఐ)

బీహార్‌లోని సంయుక్త విధాయక దళ మంత్రివర్గంనుండి వైదొలగే విషయంపై ఎస్.ఎస్ పి జాతీయ మహాసభ త్వరలోనే నిర్ణయం గైకొనేనన్నదని. సైనికుల పరిక్షమిషతోనే వెలగే తాను ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని బీహార్ ముఖ్యమంత్రి ఎస్ ఎస్ పి అధ్యక్షుడు అయిన శ్రీ కర్పూరి ఠాకూర్ తెలిపారు

మంత్రివర్గంనుండి వైదొలగవలసినదిగా ఎస్ ఎస్ పి ప్రధాన కార్యదర్శి శ్రీ పెర్నాండెజ్ చేసిన సూచనపై నిన్న ఇక్కడ విలేకరులతో ఆయన పై విధంగా చెప్పారు.

"నా అభిప్రాయంలోనే ఆదినుండి పార్టీ మిత్రులకు తెలుసు అయితే రోనే వారి మహాసభ గైకొన్న నిర్ణయాన్ని అధికారం. పార్టీ అధ్యక్షునికీ, ప్రధాన కార్యదర్శికీతాని లేదు త్వరలోనే జాతీయ మహాసభ జరగనున్నది మంత్రివర్గంలో కొనసాగాలా లేదా అనేవిషయంపైనిర్ణయం గైకొనే అధికారమూ పార్టీ రాజకీయ సంస్థలను మార్చే అధికారమూ దానికి ఉన్నాయి" అని ఆయన అన్నారు

'వైద్యకళాశాల ప్రవేశం రద్దు చెల్లదని హైకోర్టు తీర్పు

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు మార్చి 18

"పేదరు సంవత్సరాల అర్హత వైద్య కళాశాల విద్యార్థుని ప్రవేశమే చెలదని రద్దు చేసిన అధికారుల చర్య న్యాయబద్ధమైనదికాదని, అక్రమమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వెంకట్ ఒక రిట్ పిటిషన్‌ను మంజూరు చేసారు అభిప్రాయపడ్డారు.

కుమారి లిల్లీ సిరిపురంజ్ అనే ఈ విద్యార్థినిని 1969 సంవత్సరంలో ఇంటర్ గ్రేడెడ్ ఎంబిబిఎస్ కోర్సులో చేర్చుకున్నారు ప్రధానసభ నిర్ణయం ప్రకారం ఆమె మల్కీయేసని ధృవపరిచారు మెదక్ జిల్లా నంగారెడ్డిలో నివసిస్తున్న ఆమె తండ్రి మల్కీయేసని శ్రీ బాగారెడ్డి నర్టిఫికెట్ ఇచ్చారు. అవినీతి నిరోధకశాఖ వారు ఆమె తండ్రిపై అవినీతి ఆరోపణలను విచారణ జరుగుతున్నదని మల్కీ నర్టిఫికెట్ అధారంగా వైద్యకళాశాలలో ఆమెకు అడ్మిషన్ ప్రవేశాన్ని రద్దు చేయవలసినదిగా 1969లో వైద్య కళాశాల ప్రిన్సిపాలును సూచించారు. 1968లో రూపొందించిన నియమావళిలోని 24వ నియమాన్ని అనుసరించి డొంగ మల్కీ నర్టిఫికెట్టును దాఖలు చేసినందుకు గాను ప్రిన్సిపాలు ఆమెపై చర్య తీసుకొనడానికి ఉపక్రమించారు విద్యార్థిని ఇచ్చిన సమాధానంతో తృప్తిపడక, ప్రవేశాన్ని ఎందుకు రద్దు చేయరాదో వివరించమని షోకాజ్ నోటీసును ప్రిన్సిపాలు జారీచేశారు. దానిపై విద్యార్థిని ఈ రిట్ పిటిషనును దాఖలు చేసింది

1968లో జరిగిన ప్రవేశం విషయంలో 1968 నియమావళి ప్రకారం చర్య తీసుకునే వీలులేదని ఏదైనా చర్య తీసుకొనవలసిఉంటే 1969 నాడు అమలులోఉన్న నిబంధనల ప్రకారం తీసుకొనవలసినదే నని న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఇందిరా గాంధీకి నిక్సన్ ప్రశంస

వాషింగ్టన్, మార్చి 18

ప్రెసిడెంటు నిక్సన్ ఈనెల 15న తేదీన ఒక టెలివిజన్ గోష్ఠిలో మాటాడుతున్న సందర్భంలో ప్రధానిశ్రీమతిఇందిరాగాంధి ప్రవర్తన తీసుకొచ్చి అవను పరామర్శించారు

ఉపఖండ రాజకీయ రంగంలో శ్రీమతి పాత్ర గురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ శ్రీ నిక్సన్ శ్రీమతి ఇందిరా గాంధీ పరిపక్వత తీర్చారు అమెరికాలో కూడా ప్రెసిడెంటు పదవికో ప్రైస్ ప్రెసిడెంటు పదవికో పనిచేసే సమయం వస్తుంది అని అంటూ ఆయన ఇలా చెప్పారు

"ఇందిరాగాంధీకి శ్రీమతి ఇందిరాగాంధీనే చూడండి అమె మొన్నటి ఎన్నికలలో అత్యధిక బలంతో విజయం సాధించారు. ఈ విజయం మీద గవర్నెన్స్ బాగా కొన్ని సమయాలలో మన సమస్యలలో మునిగి మనం జరుపుతుంటే గమనించడ ఉండా పోతుంటాము"

ప్రతిపక్ష కాంగ్రెసుతో రాజీకి అధికార పార్టీ నిరాకరణ

న్యూఢిల్లీ మార్చి 18 (పి టి ఐ)

ప్రతిపక్ష కాంగ్రెసుతో రాజీ నిరాకరణ తమకొరకాదని అధికార కాంగ్రెస్ అభిప్రాయం నిర్ణయించినదని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టికి చెందిన సామాన్య కార్యకర్తలు మాత్రం ఈ విషయంలో నాయకత్వంపైన గట్టి ఒత్తిడి తీసుకువస్తున్నారు

ప్రతిపక్ష కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు అధికార కాంగ్రెసులో చేరిపోవడాన్ని మాత్రం అధికారపక్షం క్షమించలేదు

ప్రతిపక్ష కాంగ్రెసు కార్యకర్తలు తమ ఇష్టం వచ్చిన పార్టీలో చేరడానికి స్వేచ్ఛ ఉండాలని ఉత్తర ప్రదేశ్ ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు శ్రీ సి బి గుప్త ఇటీవల వ్యక్తపరచిన అభిప్రాయం రాష్ట్రాలలోందరు నమ్మలు రెండు రోజుల క్రితం జరిగిన అధికార వర్కింగ్ కమిటి సమావేశంలో ఈ విషయం ప్రస్తావించారు.

పార్టీని రద్దు చేసే ప్రసక్తి లేదని ప్రతిపక్ష కాంగ్రెసు వర్కింగ్ కమిటి తీర్మానించినప్పటికి బీహార్, యు పి, గుజరాత్ మైనార్ రాష్ట్రాలలో కార్యకర్తలు నాయకత్వం మీద తిరుగుబాటు సాగిస్తున్నారు

హెచ్.ఎం.టి. సిబ్బంది సమ్మె వాయిదా

హైదరాబాద్, మార్చి 18 (యు.ఎన్.ఐ. పి.టి.ఐ)

ఈనెల 18 నుండి రాత్రి సంవత్సరం పులు జరుగుతున్న దృష్ట్యా నేటి నుండి ప్రారంభం కావలసిఉన్న హెచ్ ఎం టి ఉద్యోగుల సమ్మెను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు సిబ్బంది సంఘం ఉప ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రామానుజం ప్రకటించారు

బెంగాల్‌లో మార్క్సిస్టు ఫ్రంటుకు వ్యతిరేకంగా పడినవోట్లే అధికం

గవర్నరుపై ఆరోపణలకు అధికార ప్రతినిధి సమాధానం

కలకత్తా మార్చి 18 (పి టి ఐ)

ప్రజల తీర్పును గుర్తించడంలేదని మార్క్సిస్టు పార్టి నాయకత్వాన ఉన్న యునైటెడ్ లెఫ్టు ఫ్రంటు నాయకులు ఇచ్చిన ఆరోపణను పశ్చిమబెంగాల్ గవర్నర్ నిన్న ఖండించారు మార్క్సిస్టు ఫ్రంట్ అభ్యర్థులకు రాష్ట్రంలో 48 లక్షల వోట్లు రాగా ఫ్రంటు వ్యతిరేకించిన పార్టులకు 70 లక్షలకు పైగా వోట్లు పోలైనవని అయన అన్నారు.

మార్క్సిస్టు ఫ్రంటుకు నేతృత్వం వహించిన శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ గవర్నరుకు రాసిన ఒక లేఖకు గవర్నరు అందుకున్న శ్రీ ఏ కె ముఖర్జీ రాసిన సమాధానంలోనే ఈ విషయం ఉన్నది. పత్రికలను మేలుకోవడం వలన లీకు చేసినప్పటికి ఫ్రంటు 24 గంటలు సంపాదించగా దాన్ని వ్యతిరేకించిన పార్టీలకు 1969 సీట్లు లభించాయని ఆ లేఖలో అన్నారు.

ప్రధానపక్షాలలో ఫ్రంటుకు మెజారిటి ఉన్నందున గవర్నరుకు సంతృప్తికరంగా రుజువు చేయడానికి ఇచ్చిన అవకాశాన్ని మార్క్సిస్టు ఫ్రంటు నాయకుడు వినియోగించుకోన నిరాకరించారంటే, మెజారిటి లేదన్న నమ్మకం ఆయనకూ తప్పనిసరి కావించవలసివస్తున్నదని శ్రీముఖర్జీ లేఖలో అన్నారు అందరికన్నా ఎక్కువ సీట్లు పొందినపార్టి విధాన సభలో తమకున్న బలాన్ని రుజువు చేసుకోవాలనుకున్నారు అవకాశాలనుంచి గవర్నరు రాష్ట్రపతికి సమర్పించే నివేదిక తప్పుడు నివేదిక కాగల సమాదం ఉన్నదని శ్రీ ముఖర్జీ వివరించారు.

గెంచకొనవచ్చునని శ్రీ ముఖర్జీ లేఖలో స్పష్టంచేశారు

రాష్ట్రంలో ఎన్నికలు జరిపించినది రాష్ట్రపతి పాలనను రద్దుచేసి ప్రజాపతి నియమ పాలనను పునరుద్ధరించడానికనని శ్రీ ముఖర్జీ లేఖలో స్పష్టంగా ప్రజా స్వామ్య పరిపాలనను పునరుద్ధరించడంలో పార్టీలకు సహకరించడం గవర్నరు విధి ఎనుక దానిని సక్రమంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

బొలీవియా మంత్రివర్గం రాజీనామా

లాపాజ్ మార్చి 18 (యు ఎన్ ఐ)

బొలీవియామంత్రివర్గం నిన్న రాజీనామా చేసింది దీనివల్ల అధ్యక్షుడు జువాన్ టోరెస్ నూతనమంత్రులను ఎన్నుకోవలసిన అవసరం ఏర్పడింది

గత అక్టోబరు 7న టోరెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రివర్గంలో సంక్షోభం ఏర్పడడం ఇదే ప్రథమం

"బొలీవియా విప్లవంలో నూతనదశను ప్రారంభించాలనుకుంటున్నట్లు" టోరెస్ గతంలో అనేకసార్లు ప్రకటించారు

ఉభయ కాంగ్రెస్‌ల విలీనానికి గుజరాత్ శాసన సభ్యుని సూచన

గాంధినగర్ మార్చి 18 (యు ఎన్. ఐ)

గుజరాత్‌లోని రాజకీయ పరిస్థితి గూర్చి చర్చించేందుకై ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ వెంటనే లెజిస్లేచరీపార్టి సమావేశాన్ని ఏర్పాటుచేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ ఉనాకాయ్ శాసనసభ్యులను కోరారు.

ఆ ఐదుగురు సంయుక్తంగా వ్రాసిన లేఖలో తమపార్టీ వచ్చిన విధానాలలో నిలబడ కాలదని లోక్‌సభ ఎన్నికలు ముగిసిపోవాయనీ, రెండు కాంగ్రెస్ పార్టీలనూ కలివివేయటంపై సాధ్యమైనంత త్వరలో నిర్ణయం తీసుకోవాలని, అధికార కాంగ్రెస్ పార్టీయే విలీనానికి కాంగ్రెస్‌గా నిరూపిత మవుతున్నదని తెలియజేశారు

విధాన పరిషత్తు అధ్యక్షుని పర్యటన

హైదరాబాద్ మార్చి 18

శాసనమండలి అధ్యక్షులు శ్రీ విఠలరంగారెడ్డి ఈనెల 19న హైదరాబాదు నుండి కారులో బయలుదేరి గుంటూరు వెళ్లారు 20వ తేదీ ఉదయం రాజధానికి తిరిగివస్తారు.

ఫెవికాల్®

గోడులలో వాసికెక్కిన పేరు



ఏ వస్తువైనా కానివ్వండి. ఫెవికాల్ దానికి ఉపయోగిస్తుంది. అతకటం మిక్కిలి శీఘ్రం. అతుకు శాశ్వతం. పని పరిశుభ్రం. అనేక విధాల ఉపయోగం. సరాసరిగా వాడుకోవచ్చు. ఇళ్లలో, ఆఫీసులలో, పరిశ్రమలలో విరివిగా వాడబడుతున్నది. అనేక వస్తువులను, అనేక చోట్ల, కలిపి ఉంచగల బంధం నిస్సంశయంగా ఫెవికాల్ ఒకటే.

ఫెవికాల్—
'అతుకుల' సమస్యలన్నిటికి పరిష్కార మార్గం

పంపిణీదారులు:
పరేఖ్ ఏజెన్సీస్,
పో.బా.నం. 11084, బొంబాయి-20
అహ్మదాబాదు, కలకత్తా,
ఢిల్లీ, మద్రాసు.

ఉత్పత్తిదారులు: పిడిలైట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-20

శంషాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

శంషాబాద్, మార్చి 18

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులు గత మంగళవారం నాడు స్వపరిపాలనదినోత్సవం జరుపారు

జిల్లాపరిషత్ చైర్మన్‌గా 10వతరగతికి చెందిన ఉషారాణి జిల్లా విద్యాధికారిణిగా 1 వ తరగతికి చెందిన మరియమ్మ ప్రధానోపాధ్యాయినిగా 10వ తరగతికి చెందిన సరస్వతి, తదితర పాత్రలను రాజేశ్వరి పద్మ, జేకమాల, భారతి, సౌభాగ్యం శేషరత్నం, నవిత, గౌరమ్మ సుశీల వి. పద్మ మొదలైన విద్యార్థినిలు బహు సమర్థవంతంగా నిర్వహించారు

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని శ్రీమతి డి ఎ జాన్సన్ బాలికలనుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ అలవర్చుకుని తమ భాధ్యతలను నెరవేరుస్తూ జాతియోన్నతకు కృషిచేయాలని ఉద్బోధించారు స్వపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు తమ పదవులను బహుచక్కగా నిర్వహించినందుకు అభినందించారు.

కుమారి రాజేశ్వరి వందన సమర్పణ చేసారు

తడుకపల్లి పాఠశాలలో స్వపరిపాలనదినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట, మార్చి 18

జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గత మంగళవారంనాడు స్వపరిపాలన దినోత్సవం జరిపారు

గ్రామసర్పంచ్ శ్రీ లింగారెడ్డి విద్యార్థులు బహు చక్కగా తమ పదవులను నిర్వహించినందుకు అభినందించారు

సాయంకాలం విద్యార్థుల సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి చంద్రయ్య బాలురనుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ అలవర్చుకుని విద్యాభ్యాసంలో అధిక ఆసక్తిని చూపించాలని హితవు చెప్పారు.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శిబిరం

హైదరాబాద్, మార్చి 18

శీఘ్రతర కుటుంబ నియంత్రణ నిర్వహణ నెలగా నిర్వహిస్తున్న ఈ నెలలో దిలాత్రాలు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడానికి వీలుగా హైదరాబాదులోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రత్యేకమైన ఏర్పాటుచేశారు

శస్త్రచికిత్సలు చేయించుకునేవారిని వారి స్వగృహాల నుండి ఆసుపత్రికి తిరిగి ఆసుపత్రి నుండి యింటికి తీసుకెళ్లడానికి వాహనసౌకర్యాలను కూడా కల్పించారు శస్త్రచికిత్స చేయించుకున్నవారు ఆసుపత్రిలో ఉండేకాలంలో వారి పసిపిల్లలను వెంట ఉంచుకోడానికి ఏర్పాట్లుచేశారు ఆకాలంలో వారి పోషణను ఆసుపత్రి భరించింది శస్త్రచికిత్స తర్వాత రోగులకు ప్రోత్సాహక మొత్తాలను కూడా యిస్తారు

ఇద్దరు లేక ముగ్గురు సంతానం గల స్త్రీలు శస్త్రచికిత్స చేయించుకోవచ్చు

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, మార్చి 18

మెదక్ జిల్లా, సంగారెడ్డిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు దివిజనల్ ఇంజనీరుకూ అక్కడి ఉద్యోగి శ్రీ కె అమరప్ప (తాజీ పెల్టర్)కూ మధ్యఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

పాక్ విభజన దాదాపు జరిగినట్టేనని సమితి వర్గాల అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి మార్చి 18 (పి టి ఐ)

తూర్పు పాకిస్తాన్ పాలనా కార్యకలాపాలను స్వీకరించినట్టు ప్రకటించినట్టు పాలనా వ్యవహారాలకు సంబంధించిన తగవుల నన్నింటినీ అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ స్వయంగా జారీ చేస్తుండడంతో పాకిస్తాన్ విభజన ఇక అనివార్యమని ఐక్యరాజ్యసమితి అధికారులూ దౌత్యవర్గాలవారూ భావిస్తున్నారు

ఇక ఇప్పుడు వాస్తవంగా ఆ విభజన జరుగుతుందనేది అది శాంతియుత పద్ధతిలో జరుగుతుందా అనేదే తేలవలసి ఉన్నదని పలువురు భావిస్తున్నారు

తూర్పుపాకిస్తాన్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాలుగానే ఇక్కడ పరిగణిస్తున్నారు. ఏర్పాటు ఉద్యమాల నన్నిటికి ఐక్యరాజ్య సమితి నిరసన వ్యక్తంచేసినది అయితే ఒక్క మాత్రం విషయంలో తప్ప పాకిస్తాన్‌కు చెందిన ఆ ఉపఖండ ప్రాంతాలను (తూర్పు పక్షమ సంబంధం లేకపోవడం ఒక విధి తప్పరిస్థితిని సృష్టించినది భారతదేశానికి ఒకవైపు పశ్చిమ పాకిస్తాన్ మరోవైపు తూర్పుపాకిస్తాన్ ఉన్నాయి ఒకే జాతి అనిదానికి కూడా వీలులేకుండా ప్రతి రంగంలోనూ ఉపఖండ ప్రాంతాల మధ్య తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయి

తూర్పు పాకిస్తాన్‌లో స్వతంత్రం సాగుతున్న శాసనోల్లంఘనోద్యమం ఎంతకాలం శాంతియుత పద్ధతిలో జరుగుతుందనే సందేహాలు ఉన్నాయి భారత స్వాతంత్ర్య పోరాటకాలంలో శాసనోల్లంఘనోద్యమం జరిపినప్పుడు మహాత్మాగాంధీ కూడా ఆ పని చేయలేక పోయారని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

యాహ్యాఖాన్ ప్రభుత్వం మధ్య చర్చలు జరుగుతున్న దృష్ట్యా శాంతియుతంగానే సమస్య పరిష్కారం కాగలదని వారు ఆశిస్తున్నారు.

సాంస్కృతిక హక్కులపై జాతీయ కమిషన్ ఏర్పాటు

చర్చాగోష్ఠి సిఫార్సు

న్యూఢిల్లీ, మార్చి 18 (పి. టి. ఐ)

అంతర్జాతీయ సాంస్కృతిక సంవత్సరాన్ని నిన్న ఇక్కడ ముగిసిన జాతీయ చర్చా గోష్ఠి సాంస్కృతిక హక్కుల కొరకు ఒక జాతీయ స్థాయి కమిషన్ ఏర్పాటు చేయాలని దేశ సాంస్కృతిక అభివృద్ధి కొరకు ఒక నిధి ఏర్పాటు చేయాలని రెండు ముఖ్యమైన సిఫార్సులు చేసింది.

చర్చా గోష్ఠి మూడు రోజుల పాటు జరిగింది విద్య సంస్కృతికి దూరమై పోకూడదు. జాతీయ సమైక్యత లక్ష్యం గురించి ప్రధానంగా ఈ గోష్ఠిలో చర్చించారు

ఆసియా దేశాలలోను, ఇతర ప్రాంతాలలోను అమలు పరచడానికి ఒక ప్రాంతీయ సంస్థ ఏర్పాటుతో సహా కొన్ని కచ్చితమైన కార్యక్రమాలు చర్చాగోష్ఠిలో సూచించారు

ఐక్యరాజ్య సమితి సాంఘిక విద్యా సాంస్కృతిక వ్యవహారాల సంస్థ కార్యవర్గం చైర్మన్ శ్రీ వి ఎన్ కృపాళ్ నేడు విలేకరులకు ఇతర సిఫార్సులను కూడా వివరించారు.

జడ్చర్ల సమితి గ్రామసేవకుల సంఘం

జడ్చర్ల, మార్చి 18

జడ్చర్ల పంచాయతీ సమితికిచెందిన గ్రామసేవకుల సంఘం నూతన సంవత్సర కార్యవర్గానికి శ్రీ హనుమంతు అధ్యర్యాన ఇటీవల ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ బి. వెంకటయ్య, ఉపాధ్యక్షురాలు: శ్రీమతి సుశీల, కార్యదర్శి: శ్రీ ఎన్ ఎమ్ హుమయూన్, కోశాధికారి: శ్రీ జె. జె. స్టెఫెన్.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ దరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

18-3-71

తెల్ల జొన్నలు	75-00	95-00
దడి "	75-00	85-00
పచ్చలు	66-00	69-00
పసుపు	180-00	205-00
కందులు	112-00	116-00
ఎర్రకందులుచిన్నవి	90-00	95-00
పెసలు	115-00	120-00
మినుములు	140-00	150-00
శనగలు	90-00	95-00
ఉలవలు	60-00	65-00
బెలము	105-00	110-00
సజ్జలు	55-00	56-00
తైదలు	56-00	60-00
మక్క జొన్నలు	55-00	57-00
మిర్చి	350-00	440-00
చింతపండు	100-00	175-00
ఎలిగడ	100-00	140-00
ఉలిగడ	13-00	16-00
గోధుమలు	100-00	115-00
ఎర్ర గోధుమలు	—	—
కుసుమలు	110-00	112-00
నువ్వులు	250-00	280-00
ఇతాలి పలుకులు	—	—
పెద్ద కంది పప్పు	235-00	240-00
అముదాలు	145-00	148-00
పెద కంది పప్పు	156-00	159-00
చిన్న కంది పప్పు	138-00	140-00
మినప పప్పు	200-00	208-00
పెసర పప్పు	152-00	155-00
శనగ పప్పు	110-00	112-00
పరిశుభగ పప్పు	120-00	124-00
దవియాలు	210-00	225-00
ఇతాలితాయ పెద్దవి	160-00	165-00

మెజారిటీని రుజువు చేసుకునే అవకాశం

విధాన సభలో తమ బలాన్ని రుజువు చేసుకోనడానికి మార్క్సిస్టు నాయకత్వాన గల యునైటెడ్ లెఫ్టు ఫ్రంటు నాయకుడు శ్రీ జ్యోతిబాసుకు గవర్నరువంపిన ఆహ్వానం ఇప్పటికీ అమలులో ఉన్నదని, ఏ క్షణాన్నయినా సరే దాన్ని ఆయన వినియోగించుకోవచ్చునని శ్రీ ముఖర్జీ లేఖలో స్పష్టంచేశారు

తిరుపూరు ఆర్. టి. సి. డిపో కమిటి కార్యవరం

హైదరాబాద్, మార్చి 18

తిరుపూరు ఆర్. టి సి బస్సుకండక్టర్ల ఇటీవల శ్రీ ఎమ్ ఎ హమీద్ అధ్యక్షతన సమావేశమై 1971–72 సంవత్సరానికై ఈక్రింది వారిని డిపోకమిటికి ఎన్నుకున్నారు

కార్యదర్శి: శ్రీ జి.ఎల్.నరసింహారావు సహాయ కార్యదర్శి: శ్రీ ఎస్.వి రామయ్య అర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ ఆర్ సుబ్బారావు. కోశాధికారి: శ్రీ పి. ఎస్ రావు

సభ్యులు: శ్రీయుతులు ఎమ్. పోలయ్య కె. ఎస్. ఎన్. రావు. యు. బాబూరావు

ఎప్పుడైనాసరే ఉత్తమమైన ఫ్యాన్

ఇవిగో దానికి 4 కారణాలు

ఎక్కువ చల్లని గాలికి రాలిఫ్యాన్

డి స్ట్రిబ్యూటర్లు

గ్లోబ్ ఎలక్ట్రిక్ అండ్ ట్రేడింగ్ కంపెనీ, దేవకరణ మాన్షన్ చితల్‌దాస్‌రోడ్డు లోహార్‌చాల్, బొంబాయి-2 ఫోన్: 319022/315289

హస్సోక్‌జీ ఎలక్ట్రికల్స్ ఇత్వారీ బాగ్‌పూర్-2 ఫోన్: 28864

ఎస్. ఎస్. ఏజెన్సీస్, 15 నారాయణబాగ్, ఇందోర్ సిటి ఫోన్: 81024

స్టార్ రేడియో ఎలక్ట్రికల్ కంపెనీ: స్టార్‌హౌస్ రిలీఫ్‌రోడ్డు, అహ్మదాబాదు ఫోన్: 26284/24868

డి.ఎస్. హెమ్మాడీ అండ్ కంపెనీ పోస్టుబాక్స్ నెం: 39, మార్గావ్, గోవా ఫోన్: 815

బెల్జే ఎంటర్ ప్రైసెస్ 141, దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్డు సికింద్రాబాదు ఫోన్: 76516

కుబ్రోమెటార్స్ (కె) ప్రైవేట్ లిమిటెడ్ గోండల్‌రోడు, పోస్టుబాక్స్ 205 రాజకోట్ ఫోన్: 4241/8489

శ్రీకంఠరావాద్ ఎగ్జిబిషన్ థియేటర్‌లో జరిగిన సాంస్కృతిక ఉత్సవాలలో ప్రథములుగా నెగ్గిన హైదరాబాద్ కన్నడ నాట్యరంగ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎన్. జయరావుకు ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు శంకర్‌జీ 'కప్పు'ను బహూకరిస్తున్న దృశ్యం.

తూర్పు పాకిస్తాన్ ప్రజల స్వాతంత్ర్య నిర్ణయం తిరుగులేనిది

జాతీయ అవామీలీగ్ నాయకుడు మౌలానాభషానీ ప్రకటన

ఢాకా, మార్చి 18 (యు.ఎన్.ఐ)

తూర్పుపాకిస్తాన్ స్వాతంత్ర్యం కోసం అక్కడి ప్రజలు కృతనిశ్చయులై ఉన్నారని తమ నిర్ణయంనుండి ఇతరవెనుకకు మరలేది లేదని పెకింగ్ అనుకూల జాతీయ అవామీపార్టీ నాయకుడు మౌలానాభషానీ అన్నారు,

చిటగాంగ్‌లో బహిరంగమైన ప్రదర్శన జరిపిన సందర్భంలో పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ఆయన పైవిధంగా పేర్కొన్నారు.

కల్పిడు, తూర్పు పాకిస్తానల మధ్య అనులు, అప్పులు ప్రభుత్వోద్యోగులను విభజించే నిమిత్తం పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్ ఏర్పరుచేయాలని ఆయన సూచించారు

భషానీ వయసు 89 సంవత్సరాలు. ఆయన పార్టీజాతీయ అసెంబ్లీఎన్నికలలో పాల్గొనలేదు ఆయితే తూర్పు పాకిస్తాన్ ప్రాంతంలో ఆయనకు తగినంతబలంఉంది ముజిబుర్ రహమాన్ తన రాజకీయ ప్రత్యర్థి అయినప్పటికీ ఆయన తూర్పు బెంగాల్ ప్రజల కోసం రహమాన్ సూచించిన స్వయం పరిపాలనా ప్రతిపత్తిని భషానీ బలపరిచారు

ప్రత్తి గింజల నుండి నెయ్యితీసే యత్నం

అమెరికా సహాయంతో నగరంలో పరిశోధన

హైదరాబాద్, మార్చి 18

హైదరాబాదులోప్రత్తిగింజలనుంచినెయ్యి తయారుచేయటానికి జరుగుతున్న పరిశోధన గృహిణుల పాలిట వరప్రసాదం అయ్యేఅవకాశం కన్పిస్తున్నది. ఈ పరిశోధన కృషికి అమెరికా ప్రభుత్వం ధనసహాయం అందజేసింది

నగరంలో రీజినల్ రిసర్చ్ లేబరేటరీలో ఈ పరిశోధన జరుగుతున్నది దేశంలో కంటకశెలాల అవసరాన్ని తీర్చటానికి ఇది తోడ్పడుతుంది.

ఈసంస్థ డిప్యూటీ డైరెక్టరు: ఈ లేబరేటరీ తైల, కొవ్వుపదార్థాల విభాగం అధిపతియగు డాక్టర్ కె. టి అచ్చయ్య "హైడ్రొజనేషన్ ఆఫ్ కాటన్ సీడ్ ఆయిల్స్" అనే ఈ పథకంలో ప్రధాన పరిశోధకులు. మూడు సంవత్సరాలపాటు జరిగే ఈ పరిశోధనకు అమెరికా ప్రభుత్వం తన పి. ఎల్ 480 నిధులనుంచి 1,66,000 రూపాయిలగ్రాంటు (విరాళం) ఇచ్చింది.

మరింత విలువైన వంటక తైలం (వేటిని) తయారుచేయటానికి ఈ పరిశోధనల ద్వారా ఈ పరిశోధనవల్ల అవకాశాలు లభిస్తుంది. ప్రత్తిగింజల నూనెను ఉదజనీకరణం జరుపడంద్వారా ఇదిసాధ్యం ఇందియాలోనూ అమెరికాలోనూ ప్రస్తుతంలో ప్రత్తిగింజల నూనెను ఉదజనీకృత కొవ్వు పదార్థాలుగా తయారిలో వాడుతున్నారు ఇక్కడి పనస్పతి వరి శాలలో ఇదొక ముఖ్యపదార్థం

"ప్రత్తిగింజల నూనెను ఉదజనీకరించి కృతమనెయ్యిని (లిక్విడ్ హైడ్రొజనేటెడ్ ఫాట్) తయారుచేయగల అవకాశాలను పరిశీలించటం యీ పరిశోధన లక్ష్యం. ఈ నెయ్యి హెచ్చు నిలకడగలదిగా ఉంటాయి ఎక్కువకాలం నిల్వఉంటుంది. దానితో వంటకాలు చేసినా అది పాడైన వాసనయ్యదు" అని డాక్టర్ అచ్చయ్య చెప్పారు

ఇదివరలో లభించిన మరొక పి ఎల్ 480 విరాళంతో 1968-69 మధ్య జరిపిన ఇంకొక పరిశోధన ఫలితంగా దీనికి సంబంధించి మంచి సమాచారం లభించిందని ఆయన చెప్పారు

ఇప్పటి పరిశోధన వల్ల చరిత్ర మంచి ఫలితాలు లభించగలవని ఆశించబడుతున్నది. ఈ రంగంలో ఈ ఇన్‌స్టిట్యూట్‌కగల పరిజ్ఞానం అనర్హ ఫలితంగానే పి ఎల్ 480 గ్రాంటు లభించింది" అని డాక్టర్ అచ్చయ్య చెప్పారు

ఇప్పుడు జరుగుతున్న పరిశోధనకు ఉదజనీకరణను ఏవిధ పరిస్థితులలో జరుపవచ్చునో బాగా తెలిసి ఉండటం అవసరం ఇందుకు తోడ్పడే వివిధ పోకడలను గురించి తెలిసి ఉండాలి, అని ఆయన అన్నారు

వీరితోనూ ప్రధాన పరిశోధకుల డాక్టర్ ఎం. ఆర్ సెబ్బరామ్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎం. ఎం పోలాక్ ఈ పరిశోధనలో డాక్టర్ అచ్చయ్యతో పాటు పని చేస్తున్నారు

డాక్టర్ పోలాక్ న్యూజెర్సీలో మూడేళ్ల పాటు పనిచేసి అమెరికా ఆయిల్ కెమిస్ట్ డాక్టర్ స్టీవెన్ ఎస్ జాంగ్‌తో కలిసి పని చేశారు "నా యీ ప్రస్తుత పరిశోధనలో నా అమెరికా సహచరుడు ఎంతగానో తోడ్పడుతున్నాడు" అని ఆయన అన్నారు.

విధానసభకు అర్ధాంతర ఎన్నికల ప్రతిపాదన

ప్రభుత్వం ప్రకటన చేయాలని లక్ష్మన్న సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 18

రాష్ట్ర విధానసభకు అర్ధాంతర ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నదని పత్రికలలో వస్తున్నవార్తలపై ప్రభుత్వం స్పష్టంగా ఒక ప్రకటనను చేయాలని స్వతంత్రపార్టీ నాయకుడు జి లక్ష్మన్న నేడు రాష్ట్ర విధానసభలో కోరారు.

ప్రశ్నల సమయం తర్వాత లక్ష్మన్న ఈ ప్రస్తావన తెచ్చారు. విధానసభ సమావేశం జరుగుతున్నందున ప్రభుత్వం ఈ విషయమై ఒక ప్రకటన చేయవలసిన అవసరం కలదని ఆయన అన్నారు

స్పీకర్ బి. వి సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి పనుతం నగరంలో లేరని స్వతంత్రపార్టీ నాయకుడు ప్రస్తావించిన అంశంపై మంత్రులెవరైనా వకటన చేయవలసిందిగా అని అడిగారు ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వచ్చిన తర్వాత దీనిని గురించి అడుగవచ్చని ఆర్థికమంత్రి విజయభాస్కర్‌రెడ్డి రవాణామంత్రి లక్ష్మీనరసయ్య అన్నారు.

జంటనగరాల ఆర్యసమాజ్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం

హైదరాబాద్, మార్చి 18

జంటనగరాలలోని ఆర్య సమాజం అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఈనెల 21న వగలు ఒంటిగంటకు వందేమాతరం కృష్ణదత్ అధ్యక్షతన నూర్యనగర్ (గన్ పౌండ్) ఆర్యసమాజమందిరంలో జరుగుతుంది

తూర్పు పాకిస్తాన్‌లో సైనికుల కాల్పులపై దర్యాప్తునకు ఉత్తర్వు

మార్షల్ లా ఉపసంహరించనిదే జాతీయ అసెంబ్లీకిహాజరుకాబోమని రహమాన్‌స్పష్టీకరణ

ఢాకా, మార్చి 18 (ఎ.పి.)

రెండువారాలక్రితం ఇక్కడ మార్షల్ లా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగేందుకు నిర్వహించిన ప్రదర్శకులపై సైనికులు కాల్పులుజరిపిన సంఘటనపై దర్యాప్తునకు తూర్పుపాకిస్తాన్‌లో మార్షల్ లా పరిపాలన గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ టిక్కాఖాన్ గతరాత్రి ఉత్తర్వులు జారీచేసారు.

దీనితో జాతీయఅసెంబ్లీ సమావేశంలో పాల్గొనేందుకు షేక్ ముజిబుర్ రహమాన్ నాయకత్వానగల అవామీలీగ్ సూచించిన పరతులలో ఒకదానిని మార్షల్ లా ప్రభుత్వం అంగీకరించినట్లయింది.

అయితే మార్షల్ లాను వెంటనే ఉపసంహరించాలన్న అవామీలీగ్ పరతుపై రహమాన్ యాహ్యాఖాన్‌మధ్య చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినదని అవామీలీగ్ వర్గాలవల్ల తెలిసింది.

వజా ప్రతినిధులతో కాట్మాండులో జరుగుతున్న సమావేశం జరుగుతున్నందున ప్రభుత్వం ఈ విషయమై ఒక ప్రకటన చేయవలసిన అవసరం కలదని ఆయన అన్నారు

తూర్పుపాకిస్తాన్ ప్రాంతంలో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నదని ఢాకా నుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. ఢాకా, చిటగాంగ్ నగరాలలో కర్ఫ్యూ అమలులో ఉన్నది. ఢాకా నగరంలో సైనికులు కవాతు చేస్తున్నారు. ఢాకా, చిటగాంగ్ నగరాలలో సైనికులు కాల్పులు జరిపారని తెలుస్తున్నది. ఢాకా నగరంలో ఒక పోలీసు స్టేషన్‌ను సైనికులు ఆక్రమించారని తెలుస్తున్నది. ఢాకా నగరంలో ఒక పోలీసు స్టేషన్‌ను సైనికులు ఆక్రమించారని తెలుస్తున్నది. ఢాకా నగరంలో ఒక పోలీసు స్టేషన్‌ను సైనికులు ఆక్రమించారని తెలుస్తున్నది.

మార్షల్ లాను ఉపసంహరించని పక్షములో తమ పార్టీ ఈనెల 25న ప్రారంభమయ్యే జాతీయ అసెంబ్లీ సమావేశానికి హాజరుకాదని ముజిబుర్‌రహమాన్ స్పష్టం చేసారు

జాతీయ అసెంబ్లీలోని 313 సీట్లలో అవామీలీగ్‌కు 167 స్థానాలున్నాయి.

మేనెలలో ఒంగోలుజిల్లా రచయితల మహాసభలు

ఒంగోలు, మార్చి 18

ఒంగోలుజిల్లాకు చెందిన రచయితల సందర్శినీ సంఘటితపరచి వారి మధ్య సమన్వయం పెంపొందించి సాహిత్యానికి దోహదంచేస్తూ రచయితలను ప్రోత్సహించడం లక్ష్యంగా జిల్లా రచయితల మహాసభలు ఒంగోలులో వచ్చే మేనెలలో జరపడానికి నిర్ణయించారు ఈ సందర్భంగా మండలంలోని రచయితల వివరాలతోనూ, జిల్లా సాహిత్య చరిత్రకు సంబంధించిన వ్యాసాలతోనూ ఒక సావనీర్ ప్రచురించడానికికూడా నిర్ణయించారు

ఈ క్రిందివారితో ఒక అహ్వానసంఘం ఏర్పాటు చేసారు

గౌరవ అధ్యక్షులు: రాష్ట్రమంత్రి శ్రీ ఆర్. వారపరెడ్డి, గౌరవ ఉపాధ్యక్షులు శ్రీ డి. వి. రమణారెడ్డి (జిల్లా పరిషత్ చైర్మన్) శ్రీ ఎమ్. పున్నయ్య (చా డ రి డి. సి సి అధ్యక్షులు) శ్రీ చింతా రామచంద్రారెడ్డి (శాసన సభ్యులు, గౌరవ కార్యదర్శులు: శ్రీ తలారపల్లి శివశంకర స్వామి అధ్యక్షులు: శ్రీ కాకా లక్ష్మీనరసింహస్వామి (ఒంగోలు మునిసిపల్ చైర్మన్ ఉపాధ్యక్షులు: శ్రీ యుతులు ఎమ్ వి. ఎస్ శర్మ, పోతుల వెంకయ్య, ధారాగోపాల కృష్ణ, చెరువు సుబ్రహ్మణ్యశాస్త్రి, జబ్బార్ షేక్ జాన్‌సాహెబ్ దేవరపల్లిపోలిరెడ్డి, బి వెంకటేశ్వరరెడ్డి, ఎమ్ రామచంద్రారెడ్డి, ఎస్ సీతారామయ్యనాయుడు, కోలా శాలయ్య, జే ఎస్ డేవిడ్, డాక్టర్ మండువ నరసింహారావు, బి. మార్కండేయశర్మ, బృందావనం రంగాచార్యులు రామలింగారెడ్డి, కోశాధికారి: శ్రీ నిమ్మగడ్డ లక్ష్మణ, కార్యదర్శి: శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు సహాయకార్యదర్శులు: శ్రీయుతులు వల్లూరి వెంకటేశ్వర్లు, తమిని దయానంద బి సి జగన్నాథరావు

సభా కార్యక్రమాలు జయప్రదంగా జరిపడానికి ఒంగోలుజిల్లాకు సంబంధించిన రచయితలు రచయితల వివరాలతో పాటు సాహిత్య చరిత్రకు సంబంధించిన వ్యాసాలు "కార్యదర్శి జిలారచయితల ఆహ్వాన సంఘం, రామినూతల పోస్టు, ఒంగోలుజిల్లా" అనే చిరునామాకు పంపాలని కార్యదర్శి శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

మహారాష్ట్ర అసెంబ్లీకి ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు దోబే రాజీనామా

యేవోట్‌మల్, మార్చి 18 (పి టి ఐ)

మహారాష్ట్రంలోని యేవోట్‌మల్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి ఇటీవల ఎన్నికలలో లోక్‌సభకు పోటీచేసి పరాజయం పొందిన ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ శాంబవంతరావు దోబే నిన్న మహారాష్ట్ర శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

నిన్నటి మధ్యాహ్నం 12 గంటల నుండి తన రాజీనామా అమలులోనికి వచ్చేలా పరిగణించవలసినదిగా శ్రీ దోబే స్పీకర్‌కు వ్రాసినలేఖలో కోరారు

ఆకాశవాణి

శనివారం 20-3-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ(740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉ 6.25 నుండి 7.45 వరకు
42.02 మీ (7140 కిలోసై
ఉ 8.00 నుండి 9 30 వరకు
42 02 మీ (7140 కిలోసై
ఉ 9-45 నుండి సా 6-15 వరకు
62.50 మీ (4800 కిలో సై)
సా 5-55 నుండి రా 11-05 వరకు

ఉ 6-00 వందేమాతరం 6-10 భక్తిరంజని 6-40 గరిమెళ్ళ శేషగిరిరావు నీజ: 7-00 తెలుగులో వార్తలు 7-15 సి ఎస్ రామలింగం: సితార్ 7-45 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 బాలానందం మాదిన ప్రసార సమాప్తి

మ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 గరిమెళ్ళ శేషగిరిరావు నీజ: 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 భక్తి సిమ 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలానందం మాదిన భక్తిసిమ 2-30 బాలానందం 3-00 ప్రసార సమాప్తి.

సా 6-30 జానపద గేయాలు 6-54 ప్రసార విశేషాలు 6-01 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు [హైదరాబాద్. కడపలకు మాత్రమే] 6-25 వ్యవసాయదారులకు జానపదం 6-30 గ్రామసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-16 వ్యవసాయం గృహనిర్మాణం 7-30 వార్తలు, అభిప్రాయాలు సమన్వయ పరలక్ష్మి 7-45 బాల్య జానపదం 8-00 లలిత సంగీతం: 8-30 భక్తిసిమ 8-45 హిందీలో వార్తలు [కడప విశాఖపట్నాలకు మాత్రమే] 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 నాటిక (విజయవాడ నుండి రిలే) అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 బాలానందం మాదిన జనగణమన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై.)

ఉ 6-00 వందేమాతరం 6-10 భక్తి సంగీతం 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 ప్రాదేశిక సంగీత్ 7-15 కడప కార్యక్రమము 9-00 ప్రసారి సమాప్తి

మ 2-00 విల్మగానే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగంసంగీత్ 2-30 సి ఎస్ రామలింగం: సితార్ ప్రసారిసమాప్తి

సా 6-30 సంక్షిప్తశబ్దచిత్రం 8-15 నాటిక (హిందీ) 8-45 హిందీలో వార్తలు 9-00 విల్మగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసారిసమాప్తి.

విజయవాడ

(857.1 మీ 840 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 పాట: సమాజ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత కచేరి: దేశభక్తిగీతం 7-30 పాలవెల్లి 8-01 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 పద్మావతీ పరిణయం: పీఠ 9-00 ప్రసార సమాప్తి

మ 11-45 భక్తిరంగిణి 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 హైదరాబాద్ వలె 1.30 ఆంగ్లములో వార్తలు 1-40 విశిష్టపంచాయతీ 1-50 తెలుగులో వార్తలు 2-01 బాలానందం మాదిన 2-01 పద్మావతీ పరిణయం: పీఠ 2-30 ప్రసారసమాప్తి

సా 6-30 హైదరాబాద్ వలె 6-55 స్థానిక ప్రకటనలు 8-01 ఆంగ్లములో వార్తలు 8-05 ప్రాంతీయ వార్తలు 8-15 సంప్రదాయ సంగీతం 8.25 వ్యవసాయదారులకు జానపదం 8-30 కల్పలత 9-00 తెలుగులో వార్తలు 9-15 సంగీతం 9.45 వార్తాజాలిని 8-00 యువభారతి 8-45 హిందీలో వార్తలు 9-01 ఆంగ్లములో వార్తలు 9-15 సైకిల్ అప్పారావు నాటిక 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 జనగణమన, ప్రసారసమాప్తి.

కడప

888.9 మీ (340 కిలో సై.)

సా 6-55 నుండి రా 10-35 వరకు

శనివారములు మాత్రము

సా 6-55 నుండి రా 11-05 వరకు

విశాఖపట్నం

322.6మీ (930 కిలోసై.)

రాష్ట్ర ఎన్.జి.ఓల సమ్మె సంకల్పంపైన 22న విధానసభలో చర్చ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18

రాష్ట్ర ప్రభుత్వ నాన్ గజిటెడ్ ఉద్యోగులు వారుగు లక్షల మంది వచ్చే నెల సమ్మె కోసం ఇచ్చిన పిలుపును రాష్ట్ర విధానసభ మార్చి 22వ తేదీన సావధాన తీర్మాన రూపంలో చర్చించుతుంది

స్పీకర్ బి. వి సుబ్బారెడ్డి తాము ఈ వరకే ఒక తీర్మానాన్ని అంగీకరించామని 22వ తేదీన ఒక ప్రకటనను చేయమని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు

శ్రీమతి జి ఈశ్వరీబాయి (రిపబ్లికన్) ఈ సమ్మెను గురించి ప్రభుత్వ దృష్టికి తెల్పారు రాష్ట్ర విధానసభకు అర్ధాంతర ఎన్నికలు జరుపాలని ఆలోచిస్తున్నప్పుడు ఈ సమ్మెవల్ల తీవ్రపరిస్థితి ఏర్పడగలదని ఆమె అన్నారు.

50 లక్షల లోటుతో కాశ్మీర్ బడ్జెట్

ఉమ్మూ మార్చి 18 (యు ఎన్ ఐ)

నేడు కాశ్మీర్ అసెంబ్లీలో ఆర్థికమంత్రి శ్రీ జి ఎల్ దోగ్రా ప్రవేశపెట్టిన బడ్జెట్ 50 లక్షల లోటు చూపిస్తున్నది

ఈ లోటును దేశరక్షా సొరాయిపై అదనపు పన్ను విధింపు మూలకంగానూ వినోదపన్నులపై అమ్మకం పన్ను హెచ్చించటం వలనూ మోటారుకార్లపై పన్ను, స్టాంపు డ్యూటీ, ఆస్తి పన్ను, రైళ్లు బస్సుల రేట్లు హెచ్చింపుల మూలకంగానూ పూర్తి చేయవలసిఉందని ఆయన చెప్పారు.

హైదరాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షులుగా కె. ఆర్. విష్ణు ఎన్నిక

హైదరాబాద్, మార్చి 18

నిన్న సాయంకాలం జరిగిన హైదరాబాద్ రోటరీక్లబ్ వార్షికసర్వసభ్య సమావేశంలో అంధ్రభూమి జనరల్ మేనేజర్ శ్రీ కె ఆర్ విష్ణును 1971-72 సంవత్సరానికి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

దశాబ్దం నుండి రోటరీక్లబ్‌లో సభ్యులుగా ఉండి శ్రీ విష్ణు వివిధరకాల సేవలు చేశారు ఇదివరకటి బోర్డు కు ఉపాధ్యక్షులుగా ఉండటమేగాక, అనేక కమిటీలకు నాయకుడుగా, డైరెక్టరుగా పనిచేశారు

ఎన్నికైన ఇతర కార్యవర్గ సభ్యులు: ఉపాధ్యక్షులు రొటేరియన్ పి. వి నాయక్. హానరరీ కార్యదర్శి రొటేరియన్ కె పి లాల్ అధికారి, హానరరీ సంయుక్త కార్యదర్శి రొటేరియన్ మాణిక్‌ఆర్కె. అనరరీ కోశాధ్యక్షులు రొటేరియన్ ఎం.వి సుబ్బారావు

ఈదిగువ పేర్కొనబడిన క్లబ్ డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. రొటేరియన్స్ కె.పి మెహతా, బదారీలాల్‌గుప్త ఎం ధర్మ. వి వి అప్పలపూర్ణకర్. సురేశ్‌చంద్ దీపేందర్‌సింగ్, ఎస్ ఎస్. దేంతే. ఎస్ ఎస్ ఆచార్య

రొటేరియన్ వి. కె. మాధవరావును ఈ సంవత్సరానికి ఆనరరీ ఆడిటరుగా ఎన్నుకున్నారు,

పైవేపేర్కొన్న కార్య వర్గం డైరెక్టరు. గత సంవత్సరం అధ్యక్షులు రొటేరియన్ రమేశ్‌లాహోటీతో బాటు 1971-72 సంవత్సరానికి హైదరాబాద్ రోటరీక్లబ్‌బోర్డుగా వ్యవహరిస్తారు. జూలై 1971నుండి నూతన బోర్డు అధికారంలోకి వస్తుంది.

ఫిన్లాండు మంత్రివర్గం రాజీనామా

హెల్సింకి మార్చి 18 (రాయిటర్)

ఫిన్లాండు ప్రధాని అహతి కర్జలైనెన్ గతరాత్రి తమ మిశ్రమమంత్రివర్గం రాజీనామాను అధ్యక్షుడు ఉరోకెక్కోనెన్‌కు సమర్పించారు

దరిల కంట్రోల్ బాలితానుండి 15 వస్తువులను తొలగించాలన్నప్రతిపాదనకు కమ్యూనిస్టులు వ్యతిరేకించగా వోటు చేయడంతో కర్జలైనన్ తమ పదవి రాజీనామా ఇచ్చారు

ఫిన్లాండులోని ఐదుపార్టీల మిశ్రమ మంత్రివర్గంలో కమ్యూనిస్టులు కూడా సభ్యులు

పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించిన వెంటనే మంత్రివర్గంలో చీలికలువచ్చి అనంతరం ప్రభుత్వం కొనసాగడం అసంభవమని కర్జలైనన్ అన్నారు.

మిశ్రమమంత్రివర్గంలోని పార్టీలన్నిటి సెంటర్‌పార్టీ, లిబరల్స్, స్వీడిష్‌పార్టీ పోషల్ డెమొక్రాట్స్ కమ్యూనిస్టు పార్టీ

ప్రస్తుత మంత్రివర్గాన్ని కొనసాగించాలని అధ్యక్షుడు కెక్కోనెన్ కమ్యూనిస్టులకు విజ్ఞప్తిచేసారు.

అయితే కాపీ సిగరెట్లు చక్కెరలపై కంట్రోలు ఎత్తివేయడాన్ని కమ్యూనిస్టులు వ్యతిరేకించారు.

గ్వాటెమాలాలో కాల్పులవల్ల ముగ్గురి మృతి

గ్వాటెమాలా మార్చి 18 (పి పి)

లాటిన్ అమెరికాలో గత నాలుగు నెలలుగా ముప్పుడిగా గురియౌతున్న గ్వాటెమాలాలో రాజకీయ హింసాకాండ కొనసాగుతూనే ఉన్నందువల్ల గత రెండు రోజులలోనూ ముగ్గురు వ్యక్తులు మరణించారు

తీవ్రవాదుల మధ్యతో పోలీసులు సాగించిన తుపాకీయుద్ధంలో గత మంగళవారం ఒక వ్యక్తి మరణించారు కాని ఆ మరణించిన వ్యక్తి వివరాలేవీ తెలియరాలేదు

మంగళవారం రోజునే నగరంలో పశ్చిమభాగంలో పోలీసు మాజీ కెప్టెన్ రాబెర్టో ఓరెలానా జార్జన్ అనే 35సంవత్సరాల వ్యక్తి రోడ్డులో తుపాకి కాల్పులకు గురియై మరణించాడు

దిన్న ఉదయం క్యాబినెట్‌కోఆర్డినేటర్ ప్రసిడియానో మాల్డొనాడో మెడలోభాగంలో తలియని దుండగుల తుపాకీకాల్పులకు గురియై తీవ్రంగా గాయపడి అస్పత్రిలో మరణించారు.

ఈజిప్టులో యుద్ధ సన్నాహాలు ప్రారంభం

సేనానులతో ప్రెసిడెంట్ సాదత్ సమావేశాలు జరుపుతున్నట్లు వెల్లడి

కైరో, మార్చి 18 (రాయిటర్)

దేశంలో సైనికపరిస్థితినిగురించిచర్చించడానికి ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్, ఈజిప్టు సేనానులతో వరుసగా సమావేశాలు జరుపుతున్నట్లు కైరో అధికార పత్రిక అల్ అహ్రామ్ నిన్న ప్రకటించినది

ఇటువంటి సమావేశాలు నిన్న కూడా జరిగినట్లు అల్ అహ్రామ్ పేర్కొన్నది. నిన్న ప్రధానులైన్ సేనానుల సమావేశం జరిగినది సమావేశానికి యుద్ధమంత్రి జనరల్ మహమ్మద్ ఫౌజీ ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ సాదెక్ కూడా హాజరైనారు. సమావేశం అనేక గంటలసేపు కొనసాగినది

1967జూన్ నంలో జరిగినయుద్ధంలో ఇజ్రాయేలు ఆక్రమించిన భూభాగాలను తిరిగియ్యడానికి ఇజ్రాయేలు అంగీకరించనందువలన మార్చి 7 నుండి ఉభయ దేశాలమధ్య ఏడుమాసాలుగా అమలులో యుద్ధ విరమణను రద్దుచేశారు

ప్రస్తుతం సాగుతున్న శాంతి సంభాషణలు విఫలమైతే యుద్ధాన్నితిరిగి కొనసాగించే స్వేచ్ఛను ప్రెసిడెంట్ సాదత్ పొంది వున్నారు.

"జాతిని యుద్ధానికి సన్నద్ధంచేసే కమిటీ సమావేశానికి శనివారంనాడు ప్రెసిడెంట్ సాదత్ అధ్యక్షతవహించడమన్నట్లు కూడా అల్ అహ్రామ్ పత్రిక వ్రాసినది. ఈ కమిటీలో ప్రధానమంత్రి మహమూద్ ఫౌజీ. నలుగురు డిప్యూటీప్రధానమంత్రులు జనరల్ ఫౌజీ, ఆర్థిక రవాణాశాఖ, ప్రెసిడెన్షియల్ వ్యవహారాల మంత్రులుకూడా ఉన్నారు.

బహిరంగ వేలం

గోషామహాల్‌లో స్టేడియంకు ఎదుట నెం 15-1-678/6,7 గల ఆర్ సి సి. నిర్మితమైన 2 పాతమడిగెలు, నెలకు సమారు రూ 200/- అద్దెకు వచ్చునవి మరియు నెం 15-1-678/5 గల ఒక పెంకుటిల్లు, నెలకు సుమారు రూ. 150/- వచ్చునది శనివారం 1971 మార్చి 20 తేదీ ఉదయం 10గం. వేలం వేయబడును

ఎస్టేట్ సేల్స్ కార్పొరేషన్
(రిజిస్టర్డు)
మ్యూ ప్యారడైజ్ బాల్కనీలోవలిభాగం
మోజంజాహి మార్కెట్, హైదరాబాదు.
ఫోన్: 51891

(Khan & Sons)

బహిరంగ వేలం

సిటిసివిల్‌కోర్టు లిక్విడేటరుగారు 1961 నం దావా నెం. ఓ.ఎస్. 15లో కమీషనర్‌గా నియమించిన శ్రీ డి.డి. నంపి, అడ్వొకేటు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం అగాపూర్. హైదరాబాదులోని మునిసిపల్ నెం. 6-6-300 గల ఇందిని అదే ఆవరణలో 1971 మార్చి 21 తేదీన ఉదయం 9 గంటలకు సివిల్ సైడ్‌కోర్టు మరియు సివిల్ ప్రాథమిక న్యాయమూర్తి ఆనుసరించి దిగువ సంతకం చేసినవారు బహిరంగ వేలం వేస్తారు.

సిండికేట్ కార్పొరేషన్, (రిజిస్టర్డు)
(వర్గిక్ మరియు ప్రభుత్వ ఆస్తిపన్ను)
మోజంజాహిమార్కెట్, హైదరాబాదు-1.

(Khan & Sons)

ముజిబుర్ రహమాన్‌పై నక్సలైట్ల విచారణ

కలకత్తా, మార్చి 18 (యు ఎన్ ఐ)

తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ "సామ్రాజ్యవాదుల కీలుబొమ్మ" అని నక్సలైట్లు విమర్శించారు.

"రహమాన్‌ను ఐక్య బెంగాల్ రక్షకుడిగా చూపేందుకు సామ్రాజ్యవాదులు ఆయనను గొప్పవ్యక్తిగా అభివర్ణిస్తున్నారని" నక్సలైట్లు పత్రిక దేశ్‌బ్రతిలో పేర్కొన్నారు

కార్మికులు, కర్షకుల విప్లవపోరాటాన్ని రానివ్వకుండా తాము కాలమతున్న పద్ధతిలో బెంగాల్‌ను ఐక్యం చేసేందుకు సామ్రాజ్యవాదులు యత్నిస్తున్నారని అందులో పేర్కొన్నారు.

తూర్పు పాకిస్తాన్ తుపానుబాధితులకు సహాయ చర్యల పేరుతో అమెరికా, బ్రిటన్ పశ్చిమ జర్మనీ, రష్యన్ సామ్రాజ్యవాదులు అక్కడికు సైన్యాలను పంపారని పశ్చిమ బెంగాల్‌లో విప్లవ పోరాటాన్ని పోలీసులు రిజర్వు పోలీసులకంటే అణచలేక పోవడంతో అర్ధాంతర ఎన్నికల పేరుతో అక్కడ సైన్యాన్నిదించారని ఆ పత్రికలో వివరించారు.

ఇందిరా గాంధికి ఖండూభాయ్ దేశాయి అభినందనలు

హైదరాబాద్, మార్చి 18 (పి టి ఐ)

శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా తిరిగి ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ఆమెకు తంతిద్వారా అభినందనల తెలియ జేస్తూ సమర్థవంతమైన శ్రీమతి గాంధి నాయకత్వంలో దేశం సామాజిక ఆర్థికాభివృద్ధిని సాధించగలుతుందని తాను విశ్వసిస్తున్నానని. స్థిరమైన ప్రభుత్వం ఏర్పడటంవల్ల ప్రజలు సుఖవంతమైన జీవనం సాగించగలుతారనీ తెలియజేశారు.

యూనిటు నెం 66 రాజేంద్ర, మహబూబాబాద్ డివిజను, వరంగల్ జిల్లాలోని తునికి అకటలు ది 24 మార్చి 71వ మధ్యాహ్నము 3గంటలకు

ప్రభుత్వ వ్యాపార మండలి, అటవీశాఖాధికారి కార్యాలయములో సందానము ద్వారాతిరిగి వేలంవేయబడునని యిందు మూలముగా అందరికి తెలియజేయనైనది ఇందు పాలొనగోరువారు పెరెవ్వబడిన విధముగా సందానము కొరకు రావలసినదిగా కోరబడుచున్నారు యూనిటు కొనుగోలు చేసినవారు రు 1160/-లు దీనావతు కట్టవలెను

అటవీ శాఖాధికారి,
ప్రభుత్వ వ్యాపార మండలి
హైదరాబాదు-9

(Khan & Sons)

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ.

ప్రభుత్వ వ్యాపార మండలి,

నోటీసు

యూనిటు నెం 66 రాజేంద్ర, మహబూబాబాద్ డ

క్రీడాభూమి

రెనె ఫ్రాంక్ హాకీపోటీలు:

బొంబాయి-బి. ఎస్. ఎఫ్. జట్టుల మధ్య ఆట 'డ్రా'

బెలామ్, మార్చి 18 (పి టి ఐ)

రెనె ఫ్రాంక్ హాకీపోటీలలో భాగంగా సెక్యూరిటీపోర్స్, [బి ఎస్ ఎఫ్], బొంబాయి జట్టులమధ్య నేడు కిజాంకి స్టేడియంలో జరిగిన మొదటి ఆట 'డ్రా' అయినది

నేడు జరిగిన ఈ ఆటను వేలాదిమంది ప్రేక్షకులు తిలకించారు

బొంబాయి జట్టులో గోల్కీపర్ సెడ్రిక్ పెరీరా ప్రతిభావంతంగా తన జట్టు ఓటమి అనుభవించకుండా కాపాడగలిగాడు. ఒక సందర్భంలో నాలుగుసార్లు వరుసగా బంతిని అపి, నమ్మదుడెన ఆటగాడని ప్రేక్షకుల పొందాడు.

బి ఎస్.ఎఫ్ జట్టులో మందున్న ఆటగాళ్ళలో సమన్వయ సహకారాలు లోపించడంవల్ల, అవకాశాలను ఉపయోగించుకొనలేకపోయారు

పరిశీలనగా ఉభయ జట్టులు ఒక్కగోలు కూడా కొటలేకపోయారు.

వెస్ట్ ఇండీస్, భారత జట్టులమధ్య మూడవ టెస్టు నేడు ప్రారంభం

క్వీన్స్. మార్చి 18 (రాయిటర్)

వెస్ట్ ఇండీస్ ఇండియా జట్టుల మధ్య మూడవ క్రికెట్ టెస్ట్ రేపు ప్రారంభమవుతుంది

గుంటూరులో జాతీయ కుస్తీ పోటీలు

న్యూఢిల్లీ, మార్చి 18

జాతీయ కుస్తీ పోటీలు వచ్చే ఏప్రిల్ 16 నుండి 26వ తేదివరకు గుంటూరులో జరిగుతాయి

ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మోపర్తి శ్రీ హరిరావు ఈ విషయాన్ని రెజ్లింగ్ ఫెడరేషన్‌కు తెలియజేసారు

సైక్లింగ్ పోటీలలో సికాసేన్‌కు మూడు బహుమతులు

కలకత్తా, మార్చి 18

వళ్ళిమ బెంగాల్‌కు చెందిన శ్రీమతి సికాసేన్ నేషనల్ సైక్లింగ్ చాంపియన్ షిప్ పోటీలలో మూడు బహుమతులు గెలుచుకున్నారు వెయ్యిమీటర్లు, 500 మీటరు, 2000 మీటర్ల వందెమములను ఆమె గెలుచుకున్నారు

జగ్‌జీవన్‌రామ్ రాజీనామా సమర్పణ

(1 వ పేజీ తరువాయి)

దేనన్నాను"అని ఒకఉపన్యాసంలో అన్నది

మంత్రి వర్గ సభ్యుల వర్తనలో క్రమశిక్షణ వయ్యి పేరు లేక పోవడం అయిన పార్టీ అధ్యక్షపదవి సి.సుబ్రమణ్యానికి నిష్పాక్షిత కలదనవల్లనేనని కూడా తెలుస్తోంది.

కాంగ్రెస్ సంస్థ వ్యవసాయి మార్పులు చేయటానికి కార్యవర్గం త్వరలో సమావేశ మౌతుంది

కొద్ది రోజులలో జరిగనున్న కార్యవర్గ సమావేశంలో శ్రీ నంజప్పను అధ్యక్షపదవికి ఎన్నుకుంటారని తాఎన్నికను బట్టిచే సమావేశంలోగా ఉంగే ఎఐసిసిలో అమోదిస్తారని ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టి నిజంగదవాకి సూచనలను అనుసరించే జరుగుతున్నదని తెలియవచ్చింది.

ప్రధాన మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డికి కొన్ని విషయాలలో ఉన్న విభేదాల కారణంగా శ్రీ బ్రహ్మానందరెడ్డిని సంతృప్తిపరచటానికి ఉద్దేశ్యంతో అయిన ఒక తీర్మానం శ్రీ రఘురామయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించబడిని కేంద్ర పార్టమెంటరి వ్యవహారాల డిప్యూటి మంత్రిగా ఉన్న శ్రీ హిరాసారదరి కూడా మరల స్థానాన్ని కల్పించకపోవడ నిరాశ కారణం ఇదే నని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

ఏనుక సమావేశానంతరం వెలువడే అనేక కథనాలలో ఆంధ్ర పాలకులకి కొందరికెర్లి ఉండడచ్చనికూడా వాటి భావిస్తున్నారు

బిజూపటాయక్‌తో ఒరిస్సాకాంగ్రెస్ నాయకుల రహస్య సమాలోచనలు

భువనేశ్వర్ మార్చి 18 (పి టి ఐ)

ఉత్కళ కాంగ్రెస్ నాయకుడు శ్రీ బిజూపట్నాయక్ ఒరిస్సా అధికార కాంగ్రెస్ ప్రదేశ్ కమిటి కన్వీనరు శ్రీ ఎల్ నాయక్ బర్సా నేడెక్కడో రహస్య స్థావరంలో సంభాషణలు జరిపినట్లు తెలియవచ్చింది

ఉభయుల పర్యా రెండు గంటలసేపు తర్చలు జరిగాయి

మార్క్సిస్టు పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఎ.కె. గోపాలన్ ఎన్నిక

కలకత్తా, మార్చి 18 [యు ఎన్ ఐ]

లోక్‌సభలో మార్క్సిస్టు పార్టి నాయకుడిగా శ్రీ ఎ కె గోపాలన్ ఎన్నికయ్యారు

వళ్ళిమ బెంగాల్ నుండి ఎన్నికైన శ్రీ నంబర ముఖర్జీ తిరువర నుండి ఎన్నికైన శ్రీ దశరథ్‌దేవ్ ఉపనాయకులుగా ఎన్నికయ్యారు.

ఇక్కడ సమావేశమైన మార్క్సిస్టు పార్టి పార్లమెంటు సభ్యుల సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి

శ్రీ దినేశ్ భట్టాచార్య చీఫ్ విప్‌గాను శ్రీ శ్యామ్‌కుమార్‌ను విప్‌గాను ఎన్నికయ్యారు.

వళ్ళిమ బెంగాల్ పరిస్థితిని గురించి చర్చించేందుకు రాష్ట్ర మార్క్సిస్టు పార్టి రెండు రోజుల అత్యవసర సమావేశం జరపబోతున్నది

రాయలసీమ, సర్కారు జిల్లాల ఎస్. ఎస్. పి. కార్యకర్తల సమావేశాలు

హైదరాబాద్, మార్చి 18

అర్థాంతరం ఎన్నికల అనంతరం సంయుక్త సోషలిస్టు పార్టి కార్యకర్తలలో ఏర్పడిన నిరాశనతొలగించి వారిని కార్యోన్ముఖులను చేయడానికి రాష్ట్రపార్టి కార్యదర్శి శ్రీ నాయిని నరసింహారెడ్డి రాష్ట్రంలో పర్యటిస్తున్నారు ఈనెల 21 నుండి 18 గంటలకు విజయవాడలోని పార్టి కార్యాలయంలో గుంటూరు కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల పార్టి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర పార్టి అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీ వల్లపోలు సాంబయ్య, శ్రీ నాయిని నరసింహారెడ్డి ఈసమావేశానికి హాజరవుతారు

కర్నూలుజిల్లా సంయుక్త సోషలిస్టుపార్టి కార్యకర్తల సమావేశం మార్చి 21న కర్నూలులో ఏర్పాటు కేశారు శ్రీ నరసింహారెడ్డితో బాటు శ్రీ తుర్కల చౌదరి కూడా ఈ సమావేశానికి హాజరవుతారు. విధానసభకు బహుశా జరుగనున్న అరాంతం ఎన్నికల దృష్ట్యా పార్టి పరిస్థితిని ఈ సమావేశాలలో సమీక్షిస్తారు.

తెలంగాణా వ్యవహారాలపై ప్రభుత్వం శ్వేతపత్రాన్ని సమర్పించాలని సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 18

తెలంగాణకు సంబంధించిన విషయాలపై శ్వేతపత్రం సమర్పించాలని విధాన పరిషత్ సమావేశంలో కమ్యూనిస్టునేతలు డిమాండు చేయాలని నేడు కోరారు

శ్రీ వై. వి కృష్ణారావు నేడు విధాన పరిషత్ సమావేశంలో రాష్ట్ర బడ్జెట్‌పై సాధారణ చర్చను పారంభిస్తూ తెలంగాణా వాతావరణంలో ఐక్యరాష్ట్రాలు ఏర్పడిన తరువాతనుండి ప్రభుత్వం ఏమిచేసిందో శ్వేతపత్రం తయారు చేయాలి దో శ్వేతపత్రం తయారు చేయాలని కోరుతున్నారని అయిన అన్నారు

శ్రీ యస్ యస్ రాయన్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలోనే నిమగ్నమై ఉండేటు చేయటం కాదు కాదని శ్రీ చౌరు అన్నారు

శ్రీ యస్ తులసి కి లింగంగారావు కి అచ్యుతరామరాజు ఎమ్ గిరిధరరావులు కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

రేపు ఉదయం 10 గంటలనుండి ఈ చర్చమరల కొనసాగుతుంది

'తెలంగాణా కాంగ్రెస్ ద్వారానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుసాధ్యం'

టి పి సి సి సమావేశంలో వెల్లడి

హైదరాబాద్ మార్చి 18

తెలంగాణ కాంగ్రెస్ పార్టి మాత్రమే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని సాధించగలుగుతుందని. అంతేకాక తెలంగాణా ప్రాంతంలోని స్థిరమైన రాజకీయ పార్టీగా ఉండేది అదొక్కటేనని తెలంగాణాకాంగ్రెస్ సమావేశంలో అమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రజాసమితి నాయకత్వం ప్రత్యేకతెలంగాణా ఉద్యమాన్ని పిరికిగా నీరుగార్చి ప్రజల ఆకాంక్షను భంగపరచిందో ప్రజలకు తెలియజేయాలని ఇదా ఈ సమావేశంలో నిర్ణయించారు.

తెలంగాణా కాంగ్రెస్‌ను శక్తివంతం చేయడం ప్రత్యేకరాష్ట్రం సిద్ధించడమే గాక కొద్దిమంది స్వార్థపర నాయకులు, మా స్వాములు మతతత్వ దోరణులు గల స్వార్థపరనాయకుల అధికారాలను కొనసాగకుండా చేయవచ్చునని ప్రజలకు నచ్చచెప్పాలని వారు నిర్ణయించారు

ఈ సమావేశానికి శ్రీ కొండాలక్ష్మణ్ అధ్యక్షత వహించారు పీర్యోధుల కార్యకరులు దాదాపు రెండు వందల వంది ఈ సమావేశానికి హాజరైనారు.

తెలంగాణా కాంగ్రెస్ నగర కమిటిని ఈ క్రింది సభ్యులతో ఏర్పాటు చేసారు

అధ్యక్షుడు శ్రీ ఎమ్ బి కుమార్. ఉపాధ్యక్షులు డాక్టర్ డి హన్మంతరావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీయుతులు జి ఎస్. నారాయణ,సి నారాయణ,కార్యదర్శి మహమ్మదిజాఖిర్ అబ్దుల్లా సభ్యులు శ్రీయుతులు తూపరాసు అంజయ్య దిరత్నం కొటేశ్వరరావునాయుడు, దరమ్ సింగ్ పరిపీఅనమ్ ఇంకా కొంతమంది సభ్యులను చేర్చుకొనేందుకు వారు నివేదికమిటీలను ఏర్పాటుచేసేందుకు నగర కమిటికి అధికారాలిచ్చారు తీర్మానించారు

విద్యార్థి యువజన కమిటీలను, ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు

యం లింగం పంచాయతీ ఎన్నికలు మొదలుకొని పార్లమెంటరీ ఎన్నికల వరకూ ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో నిమగ్నమై ఉండిందని విధాన సభకు కూడా అర్థాంతర ఎన్నికలు నిర్వహించే ప్రయత్నం చేయటంద్వారా ప్రతిష్ఠ యింపజాలగానీ ఇంకా కొంతకాలం ఈ ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలోనే నిమగ్నమై ఉండేటు చేయటం కాదని శ్రీ చౌరు అన్నారు

శ్రీయుతులు కి లింగంగారావు కి అచ్యుతరామరాజు ఎమ్ గిరిధరరావులు కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

రేపు ఉదయం 10 గంటలనుండి ఈ చర్చమరల కొనసాగుతుంది

బెంగాల్‌లో అధికార కాంగ్రెస్‌కు మితవాద కమ్యూనిస్టుపార్టీ మద్దతు

కలకత్తా మార్చి 18 (యు.ఎన్ ఐ పి టి ఐ)

వళ్ళిమ బెంగాల్‌లో మంత్రివర్గ నిర్మాణంలో అధికార కాంగ్రెస్‌కు వెలుపల మద్దతు ఇవ్వడానికి మితవాద కమ్యూనిస్టుపార్టి రాష్ట్రకమిటి నేడు నిర్ణయించినది

తమదార్టి 18 సూత్రాల కార్యక్రమం పాతపద్ధతిగా అధికార కాంగ్రెస్‌కుమద్దతు ఇస్తుందని, అతే మంత్రివర్గంలో తమ పార్టి చేరదని మితవాద కమ్యూనిస్టుపార్టి కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ భవానీ సెన్ రాష్ట్రకమిటి సమావేశానంతర విలేకరులతో చెప్పారు

అసెంబ్లీలో మితవాదకమ్యూనిస్టుపార్టికి 13 స్థానాలు ఉన్నాయి 105 స్థానాలు కల అధికార కాంగ్రెస్‌కు అసెంబ్లీలో వూర్తి మెజారిటికి అవసరమైనది 84 మంది సభ్యుల మద్దతు అవసరం

మితవాద కమ్యూనిస్టుపార్టి ప్రకటించిన మద్దతు వల్ల అధికారకాంగ్రెస్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ సిద్ధార్థశంకర్ రాయ్ పశ్చిమబంగ సమాజ్ వాదీ పార్టి మంత్రివర్గ నిర్మాణంలో ఇతర పార్టీల సహకారానికై తాను జరుపుతున్న చర్చలలో కొంత ప్రగతి ఏర్పడిందని చెప్పారు వచ్చే వారంలో మంత్రివర్గం ఏర్పాటు జరగవచ్చని అయిన అభిప్రాయ వ్యక్తం చేశారు.

అధికార కాంగ్రెస్ స్థానికంగా మంత్రి పదవులను తమ పార్టీ కలపడమనుకుంటుందని పి యస్ పి. నాయకుడు శ్రీ సమరేంద్ర కుమార్ ప్రకటించారు. అధికార కాంగ్రెస్ మద్దతుతో మెజారిటి సాధించి ఏర్పాటుకు జరిగిన, అధికార కాంగ్రెస్ నాయకత్వంలోనే మంత్రి వర్గ నిర్మాణం జరగాలని శ్రీ గుప్తా అన్నారు అసెంబ్లీలో పి యస్ పి సభ్యులు మద్దతు ఉన్నారు

అధికార కాంగ్రెస్‌కు మితవాద కమ్యూనిస్టుపార్టి మద్దతు పట్ల సోషలిస్టు యూనిటి సెంటర్ కార్యదర్శి శ్రీ నిహార్ ముఖర్జీ తీవ్ర వ్యతిరేకత ప్రకటించారు అది తప్పుడు నిర్ణయమని వ్యాఖ్యానించారు.

మితవాద కమ్యూనిస్టుపార్టి నిర్ణయంపై వ్యాఖ్యానించడానికి ఫార్వర్డ్ బ్లాకు బాయు కుడు నిరాకరించారు.

మార్క్సిస్టు నాయకుని విమర్శ

హైదరాబాద్: మితవాద కమ్యూనిస్టు పార్టి వళ్ళిమ బంగాల్ రాష్ట్ర కమిటి. మంత్రివర్గ నిర్మాణంలో అధికార కాంగ్రెసుకు మద్దతు ప్రకటించినదన్నవార్తపై మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య వ్యాఖ్యానిస్తూ మితవాద కమ్యూనిస్టు పార్టి ఉద్దేశ్యం ప్రతిపక్ష పార్టిగా లేదనీ విప్లవపథం అనలే కాదని అన్నారు బూర్జువాలతో ఆ పార్టి పూర్తిగా కలసిపోయినట్లేనని అయిన అన్నారు

ప్రధాని ఇందిరకు కొసిగిన్ శుభాకాంక్షలు

మాస్కో, మార్చి 18 (యు ఎన్ ఐ

భారత ప్రధానిగా శ్రీమతి ఇందిరా గాంధీ ఎంపిక కావడంపట్ల సోవియట్ ప్రధాని అలెక్సి కొసిగిన్ హార్దిక శుభాకాంక్షలు తెలిపినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ తెలియచేసింది

పార్లమెంటుకు జరిగిన ఎన్నికల సందర్భంగా ప్రజల అభిప్రాయం అనుగుణంగా శ్రీమతి గాంధీ దేశ నాయకురాలుగా ఎంపిక కావడంపట్ల సోవియట్ ప్రజలకు హర్షం కలిగించిన కొసిగిన్ తనసందేశంలో పేర్కొన్నారు

"భారతదేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుతూ, దేశ అభివృద్ధికోసమే అవిశ్రాంతంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడుతాయని నేను ఆశిస్తున్నాను. మీ నాయకత్వంలో మీ దేశ ప్రజలు సాధించిన విజయాలకు మా హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని కొసిగిన్ తెలిపారు

అష్టదేశపరిశీలకబృందం నుండి మలేసియా ఉపసంహరణ

కౌలాలంపూర్, మార్చి 18 (పి టి ఐ)

ఇటీవల సింగపూర్‌లో జరిగిన కామన్ వెల్త్ దేశాల ప్రధానుల సమావేశం నిర్ణయించిన మేరకు హిందూ మహాసముద్ర దక్షిణ పసిఫిక్ ప్రాంతాల అష్టదేశ పరిశీలకబృందం నుండి తాను వైదొలగాలని నిశ్చయించుకున్నట్లు మలేసియా బ్రిటన్‌కు నేడు తెలియజేసింది.

ఈ నెలాఖరులో లండన్‌లో జరిగే ప్రాథమిక సమావేశంలో మలేసియా పాల్గొనలేకున్నదో లేదో తెలుసుకొనటానికి కామన్‌వెల్త్ సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శి అర్నాల్డ్ స్మిత్ లేవనెత్తిన ఉత్తరానికి సమాధానంగా మలేసియా పై సమాధానమిచ్చింది.

దక్షిణ ఆఫ్రికాకు హెలికాప్టర్లను అమ్మకంచేసిన వారంలోగా పరిశీలక బృందంలో పాల్గొనవద్దని సింగపూర్ ఇండియాలు నిర్ణయించుకున్న తదుపరి మలేసియాకూడా ఇదే నిర్ణయాన్ని తీసుకున్నాయి

తెనాలి రేపల్లె స్టేషన్ల మధ్య ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పిన సంఘటన

సికింద్రాబాద్ మార్చి 18

దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని తెనాలి, రేపల్లె రైల్వేస్టేషనమధ్య పలెకోని స్టేషన్ సిగ్నల్ పాసింజర్ రైలు నేడు పట్టాలు తప్పినది. ఎవరికి గాయాలు తగులలేదు అయితే ఈ సంఘటన వలితంగా రేపల్లె గుంటూరు మధ్య బ్రాడ్‌గేజ్‌పై నడిచే 407, 408 ప్యాసింజర్ రైళ్ళను నేడు రద్దుచేసినట్లు దక్షిణ మధ్య రైల్వే కేంద్ర కార్యాలయంనుండి వెలువడిన ఒక ప్రకటనలో తెలియచేసారు.

ప్రతిపక్ష కాంగ్రెస్‌కు రామసుబ్బారెడ్డి రాజీనామా

హైదరాబాద్ మార్చి 18 (పి టి ఐ)

రాష్ట్ర విధాన సభలోని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామసుబ్బారెడ్డి నేడు తమ పార్టికి రాజీనామా సమర్పించారు.

ఇటీవలి అయిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా విధానసభలో వ్యవహరిస్తారు

ఏప్రిల్ 8న మహావీర్ జయంతి

హైదరాబాద్, మార్చి 18

జైన సేవా సంఘం ఆధ్వర్యాన వచ్చే నెల 8వ తేదీ గురువారంనాడు మహావీర్ జయంతి జరుపడానికై ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు వారంరోజుల పాటు నిర్వహించి మహావీర్ సందేశాలను ప్రచారం చేస్తారు

ఈ సందర్భంగా మహావీర్ ప్రవచనాలపై జైన సాహిత్య ప్రదర్శన, రథ సమ్మేళనం మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తారని నాగపూర్‌లోని ప్రముఖ బౌద్ధ సభ్యుని బాదసి ఆనంద కౌశల్యాయనం ఈ కార్యక్రమంలో పాల్గొంటారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి వారాంతోత్సవం చేస్తారని జైన సేవా సంఘ కన్వీనర్ పత్రికా ప్రకటనలో తెలియచేసారు.

నెల్లూరులో సిక్స్‌టైటు అరెస్టు

నెల్లూరు, మార్చి 18 (పి టి ఐ)

కె ఐ వాదర్ పీరాన్ అనే వ్యక్తిని నిన్న ఆక్కడ ఒక హోటల్ వద్ద పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి మనోహరం అరెస్టు చేసారు.

కొద్దికాలం క్రితం మద్రాసులో పరిత్యక్తాన్ పోలీసు బస్సును తగులబెట్టిన సంఘటనకు సంబంధించి తనిఖీకాడు పోలీసులు వాదర్‌మీదనాకోసం అన్వేషిస్తున్నారు.

బ్రిటన్‌నుండి ఇండియాకు 29 కోట రుణం ఏర్పాటు

న్యూఢిల్లీ మార్చి 18 (యు.ఎన్ ఐ.)

దేశంలోని ప్రత్యేక అవసరాలకై బ్రిటన్ సహాయకంగా ఇవ్వ నిశ్చయించిన 29 కోట 80 లక్షల మొత్తాన్ని 8 విధాలైన ఋణాలుగా స్వీకరించేందుకై నేడు ఒప్పందాలపై ఇరుదేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు

పెద్ద ప్రాజెక్టుల నిర్మాణంలో బ్రిటన్ సహకారం సూచకంగా జాతీయాభివృద్ధికి అవసరమైన సాధన సామగ్రిని భారత దేశం బ్రిటన్ నుండి కొనుగోలు చేసేందుకుగాను ఈ ఋణాలు నిర్దిష్ట మైనాయి. బ్రిటిష్ హైకమిషనర్ సర్ మారిస్ జేమ్స్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి డాక్టర్ ఐ. జి పటేలుతో ఈఒప్పందాలపై సంతకాలు చేశారు

గడిచిన కొన్నిసంవత్సరాలలో బ్రిటన్ నుండి లభించిన ఋణాలకంటేనే ఇవి తక్కువలేనవి నిబంధనలతో ఈ ఋణాలను బ్రిటన్ ఏర్పాటు చేసింది ఈ ఋణాలను వచ్చే సంవత్సరాలలోగా తిరిగి ముట్టజెప్పేటు ఏర్పాటయినవి వాణిజ్య పంచవర్ష ప్రణాళికలోని చివరి నాలుగుసంవత్సరాలలో సహాయంగా బ్రిటన్ ఇవ్వనలచుకున్న మొత్తం 129 కోట 60 లక్షల లోని భాగంగానే ఈఋణాలను ఏర్పాటుచేయటం జరిగింది.

అక్కన్నపేట గ్రామంలో హరిజన దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, మార్చి 18

హుస్నాబాద్ పంచాయతీసమితికి చెందిన అక్కన్నపేట గ్రామంలో ఇటీవల హరిజన దినోత్సవం జరిపారు

ఈ సందర్భంగా హరిజనవాడలో శ్రమదానంతో వీధులను శుభ్రపరిచి గృహాలను అలంకరించారు

శిశు ప్రదర్శన, గృహాలంకరణ పోటీలు నిర్వహించి హరిజన విజేతలకు బహుమతులు బహూకరించారు.

ఆ తర్వాత సామూహిక భోజనాలు ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికై అక్కన్నపేట గ్రామానికి చెందిన శ్రీయుత జగన్నాథరావు సహకరించారు.

'అధికారకాంగ్రెస్‌తో కలసి మిశ్రమప్రభుత్వం ఏర్పాటుకు యత్నం'

ఉత్కళ కాంగ్రెస్ తీర్మానం

కటక్, మార్చి 16 (పి టి ఐ)

సోషలిస్టు కార్యక్రమాల అమలుకు కంకణబద్ధంగా పనిచేయడానికి అధికార కాంగ్రెస్ సంసిద్ధత ప్రకటిస్తే ఆ పార్టీతో కలసి మిశ్రమప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగానే ఉన్నామని ఉత్కళ కాంగ్రెస్ ప్రకటించినది.

శనివారం తమ పార్టి ప్రయోజనాలను దృష్టిలో పెటుకొని మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు అధికార కాంగ్రెస్ సముముఖత ప్రకటించకపోతే సోషలిస్ట్ కార్యక్రమాల అమలులో సహకరించడానికి సిద్ధపడే ఇతరపార్టీలతో కలిసి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి యత్నిస్తామని ఉత్కళ కాంగ్రెస్ కార్యవర్గమూ, లెజిస్లేచర్ పార్టీ విస్తృత సంయుక్తంగా సమావేశమై తీర్మానించింది

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం అవసరమని. అయితే ఏపార్టీకి మెజారిటీరానందున మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తప్ప మరో మార్గం లేదని ఆ సమావేశంఅభిప్రాయ పడినది,

ముషీరాబాద్‌లో రామనవమి ఉత్సవాలు

హైదరాబాద్, మార్చి 18

నగరంలోని ముషీరాబాద్ చారస్తావద్ద నున్న శ్రీరామ మందిరంలో వచ్చేనెల 4వ తేదీనుండి శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారామకల్యాణ మహోత్సవ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా భజనలు, హరికథలు, సంగీతకచేరీలు, నాటకాలు ఇత్యాదికార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు

Prabhat

మార్చి 19, 20, 21 తేదీలు
రోజూ ఉదయం 11-30 గంటలకు
'రాజామలయ సింహా'
రంజన్, రాజనాల, రాజనులోదన,
షావుకారు జానకి, పద్మనాభం

నర్సింగపూరు గ్రామంలో తీవ్రవాదులతో ఘర్షణలో ఇద్దరికి స్వల్ప గాయాలు

వరంగల్, మార్చి 18 (పి టి ఐ.)

వరంగల్‌జిల్లా ములుగు తాలూకాలో లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన నర్సింగపూర్ అనే గ్రామంలో గ్రామ రక్షణ దళంవారు ఈనెల 16వ తేదీ ఉదయం నవజ్యోతిసరీ కమ్యూనిస్టులదళాన్ని ఎదుర్కొనగా రక్షణదళంలోని ఇద్దరికి స్వల్ప గాయాలు తగిలాయి. రి వి ల్యూ వ సరీ కమ్యూనిస్టుల దళంవారు కనపడకుండా పారిపోయారు.

RAJASTHAN STATE LOTTERIES

అనుదిన 'డా' లాటరీ
'డా' తేది 16-3-1971
ఒక బహుమతి రూ. 1000/-
టికెట్ నెం. A-278001
నాలుగు బహుమతులు (ప్రతిది) రూ. 500/-
టికెట్ నెంబర్లు:
C—229104 A—497308
D—392934 E—087530
మీగతా సీరీస్‌లో పై నంబర్లుగల టికెట్లకు ప్రతి దానికి రూ 50/- చొప్పున 20 కన్సోలేషన్ బహుమతులు.
డైరెక్టర్
స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్
రాజస్థాన్, జైపూర్

అల్జీరియా నుండి పాకిస్తాన్‌కు చమురు సరఫరా నిలిపివేత

పారిస్, మార్చి 18 [ఎ.పి.]

అల్జీరియాలోని సహారా ఎడారి ప్రాంతం నుండి పశ్చిమదరా కొస్తా ప్రాంతం వరకు కల ప్రధానమైన రెండు సరఫరా మార్గాల ద్వారా చమురు సరఫరాలేసే కార్యక్రమానికి స్వస్తిచెప్పినట్లు ఇక్కడ తెలియవచ్చినది.

ట్యునీషియా నౌకాశ్రేణుకు, అల్జీరియా నౌకాశ్రేణుకూ చమురు సరఫరాచేయడాన్ని నిన్న టినుండి నిలిపివేసినట్లు అల్జీరియన్లు తెలిపారు.

రామస్వామి నాయకర్ చర్యలపై నగర సభలో ఖండన

సికింద్రాబాద్, మార్చి 18

ఈనెల 14న శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో గీతా ప్రచార సంఘ అధ్యక్షులు గీతా ప్రచారకులు, బ్యాళ్ళాపురం శ్రీ శిష్టాసుబ్బారావు అధ్యక్షతనబహిరంగ సభ జరిగింది

"మతి దేవతామను రేకెత్తించి, దేవతా మూర్తులను బహిరంగ స్థలములో అవమానించిన శ్రీ రామస్వామి నాయకరు చర్య 40 కోట్ల హిందూజాతికి అవమానకరము. యిట్టి చర్యను యీ సభ ఖండించుచున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు యీ విషయమై తగు విచారణ జరిపించగలందులకు కోరడమైనది."

జనాబాలెక్కలు సేకరిస్తున్న ఉపాధ్యాయులకు ప్రతిఫలం 50 రూపాయలకు పెంచాలి

ఉపాధ్యాయసంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 18

జనాభాలెక్కల సేకరణకార్యక్రమంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు అధమం 50 రూపాయల చొప్పున అయినా ముట్టజెప్పాలని, అలా చెసినప్పుడే కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన 160 రూపాయలలో ఇంకా 45 రూపాయలు మిగులుతుందని, అందువల్ల ఉపాధ్యాయ సంఘం చేసిన యీ ప్రతిపాదనను మన్నించాలని ఉపాధ్యాయ సంఘం హైదరాబాదీజిలాకా ఉపాధ్యక్షుడు శ్రీ వి. నరసింహా జనాభా లెక్కలశాఖ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

FOR MARRIAGES and festivals
Beautiful BANARAS SAREES
Silk, Georgette, Cotton
Fashions
PARK LANE, SECUNDERABAD.
పబ్లిక్ గార్డెన్-లేడి హైదరాబాద్ ఎదుట
హైదరాబాద్

స్వాధీనంతో గొప్ప వేలం

ఓల్డ్ రోడ్డు లా కాలేజి సమీపమున్న సెం: 4-1-917 వస్త్రభవనము "పర్వీనవిలా" సుమారు 1400 చ గ విస్తీర్ణములో అధునిక సౌకర్యములన్నియు కలిగియున్నది నెలకి రూ. 1600/- అద్దె రాబట్టును 21.3.1971 తేది ఆదివారం ఉదయం 11 గంటలకు నాలుగు విడిభాగములలో వేలం వేయబడ స్వాధీనం తీయబడును

ఎస్టేట్ (సేల్స్) కార్పొరేషన్, రిజిస్టరు
న్యూ పారడైజ్ లాడ్జ్ లోపల మోజంజాహి మార్కెట్ హైదరాబాద్-1.
ఫోన్: 61891

(Khan & Sons)

డా॥ చౌహాన్‌గార్ని సంప్రదించండి

40 సంవత్సరాలుగా సెక్సు (నపుంసకులు) చికిత్సలో అనుభవం గల డా॥ చౌహాన్ యావత్ ప్రపంచ సెక్సు స్పెషలిస్టు గార్ని సంప్రదించి మీ వైవాహిక జీవితాన్ని సమయం లేనుకోండి గమనిక: ప్రతియొక్క బలహీనత లేదా మూత్రమయోక్క నరాల బలహీనత, నరములు ని స్త్రీ మొదలైన సెక్సుకు సంబంధించిన అన్ని రోగాలు వూరగ పోగొట్టగలరు.

సంప్రదించు సమయము: ఉదయము 9 గం॥నుండి సాయంత్రం 9గం॥వరకు

కుల్దీప్ మెడికల్ హాల్ (స్థాపితము 1947)

మోజంజాహి మార్కెట్ వద్ద మేయర్ బ్రిడ్జ్ కంపెనీ ఎదుట
ముకరంజాహీరోడ్ హైదరాబాద్ (ఆంధ్ర) ఫోన్ నెం 62287

(Khan & Sons)

"ఇందిర విజయం ప్రజల విజయం కాదు"

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మార్క్సిస్ట్ పార్టీ అభిప్రాయం

కలకత్తా, మార్చి 18 (పి.టి.ఐ)

లోక్‌సభ అర్థాంతర ఎన్నికలలో ఇందిరాగాంధీకి లభించిన విజయం ప్రజలకు లభించిన విజయంగా కానీ ప్రజాస్వామిక వాదుల లేక ప్రజాతంత్ర జనవళికి లభించిన విజయంగా కానీ పరిగణించడానికి వీలులేదని మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ పోలిట్ బ్యూరో ప్రకటించింది.

అధికార కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయమైన విజయం లభించినమాట గత వ్యాపారాలకు పట్టి ఏజెంటయిన పార్టీలను ప్రజలు తుడిచిపెట్టిన మాట వాస్తవమే అయితే అంతిమ తీర్పు దేశ దారిద్ర్యానికీ, నిరుద్యోగానికీ వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజానీకానికి లేదు. ప్రజాస్వామిక శక్తులకు లభించిన విజయంగా దానిని పరిగణించరాదు అసలు గుత్త వ్యాపారుల ఏజెంటుకు ప్రజాబలం ఏమాత్రం లేదనేది స్పష్టమైనది అధికార కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలనే తన విధానాన్ని సమర్థించుకోవడానికి ఆ ఏజెంట్లనుండి దేశానికి జరిగిన నష్టాన్ని గురించి గోరంతను కొండంతగా మితిమీరి కమ్యూనిస్ట్ పార్టీ చిత్రించినదని పోలిట్ బ్యూరో వివరించినది

లోక్‌సభ అర్థాంతర ఎన్నికలో మిత్రవాద కమ్యూనిస్టు పార్టీ, ఎస్ ఎస్ పి, పి.ఎస్.పి అనుసరించిన పొరపాటు వైఖరులవల్లనే అధికార కాంగ్రెస్ అభివృద్ధి నిరోధక పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా అధికారంలోకి వచ్చినదని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో విమర్శించింది.

పశ్చిమ బెంగాల్‌లో మెజారిటీ సీటులు సంపాదించడంలో చివరలమైన అధికార కాంగ్రెసును గద్దెనెక్కించడానికి వామపక్ష పార్టీలు అంగీకరించే అది ప్రజలకి "దొంగచేసినదే" అగలని మార్క్సిస్టు పార్టీ పోలిట్ బ్యూరో హెచ్చరించింది

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ప్రజల కోరికకన్న ఐక్య సంఘటనను మితవాద కమ్యూనిస్టులు, ఇతర పార్టీల పార్టీల విచ్ఛిన్నం చేసి ఉండనివ్వకుండా ప్రధాన ప్రతిపక్ష పార్టీల కర్తవ్యమని పోలిట్ బ్యూరో వివరించింది

కేంద్రంతో రాజీలేని పోరాటం సాగించడానికే పశ్చిమ బెంగాల్ నవనిర్మాణ పరిష్కారం కానీ పోలిట్ బ్యూరో విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ప్రజల కోరికన్న ఐక్య సంఘటనను మితవాద కమ్యూనిస్టులు, ఇతర పార్టీల పార్టీల విచ్ఛిన్నం చేసి ఉండనివ్వకుండా ప్రధాన ప్రతిపక్ష పార్టీల కర్తవ్యమని పోలిట్ బ్యూరో వివరించింది

అధికారం కాంగ్రెస్ అభివృద్ధి నిరోధక పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా అధికారంలోకి వచ్చినదని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో విమర్శించింది.

పశ్చిమ బెంగాల్‌లో మెజారిటీ సీటులు సంపాదించడంలో చివరలమైన అధికార కాంగ్రెసును గద్దెనెక్కించడానికి వామపక్ష పార్టీలు అంగీకరించే అది ప్రజలకి "దొంగచేసినదే" అగలని మార్క్సిస్టు పార్టీ పోలిట్ బ్యూరో హెచ్చరించింది

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ప్రజల కోరికన్న ఐక్య సంఘటనను మితవాద కమ్యూనిస్టులు, ఇతర పార్టీల పార్టీల విచ్ఛిన్నం చేసి ఉండనివ్వకుండా ప్రధాన ప్రతిపక్ష పార్టీల కర్తవ్యమని పోలిట్ బ్యూరో వివరించింది

కేంద్రంతో రాజీలేని పోరాటం సాగించడానికే పశ్చిమ బెంగాల్ నవనిర్మాణ పరిష్కారం కానీ పోలిట్ బ్యూరో విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు